విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

గురువారం 21 నవంబరు 2024 8 పేజీలు

ఎన్నికల వాగ్దానాన్ని అమలు చేయాలి

ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి... సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని తక్షణమే అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. పట్టణాలలో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇచ్చి అర్హులైన పేదల చిరకాల కోరికను తీర్చాలని కోరారు. ఎన్నికల హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలని కోరుతూ గుంటూరు నగర శివార ప్రాంతమైన చౌడవరం లోని 187, 188 సచివాలయాలలో ఆయా సచివాలయ ఇన్‌చార్జ్‌లకు అర్హులైన అర్జీదారులతో కలిసి సీపీఐ శ్రేణులు బుధవారం అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల -మిగతా 2 లో ...

శ్లాబ్ విధానం తొలగించాలి

-ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్రంలోని పని చేస్తున్న 108 సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ప్రస్తుతం ఉన్న శ్లాబ్ విధానం తొలిగించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీ 108 సర్వీసెస్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రథమ సభ సమావేశం బుధవారం గొల్లపూడిలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎం సుభాని ఆధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం ప్రారంభంలో జి.ఓబులేసు -మిగతా 2 లో ...

23, 24 తేదీల్లో

ఓటర్ల జాబితా సవరణ

అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు : కలెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : నగరంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ చాంబర్‌లో బుధవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిదులతో జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫోటో ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం 2025లో భాగంగా గత అక్టోబరు నెల 29వ తేదీన సమగ్ర ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించడం జరిగిందని, అందులో అభ్యంతరాలు గాని, క్లైములు కాని చేయదలచిన ఈ నెల 28వ తేదీ వరకు గడువు వుందని జిల్లా కలెక్టరన వివరించారు. ఈ నెల 23,24 తేదీల్లో జిల్లాలోని అన్ని పోలింగస కేంద్రాల్లో ఓటర్ల జాబితాలో కొత్తగా ఓటర్లుగా పేరు నమోదు చేయడానికి చిరునామా లేదా ఇతర చేర్పులు, మార్పులు చేయడానికి బూత్ స్థాయి అధికారులు దరఖాస్తు పత్రాలు 6,7,8 స్వీకరిస్తారని -మిగతా 2 లో ...

ఆహారంలో నాణ్యత ఉండాలి

వట్టిచెరుకూరులో అంగన్‌వాడీని తనిఖీ చేసిన కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : వట్టిచెరుకూరు మండలంలోని కోవెలమూడి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని, ముట్లూరు గ్రామంలో నిర్మాణం లో ఉన్న క్యాటల్ షెడ్(పశువుల పాక) నిర్మాణ పనులు, అనంతవరప్పాడులో డ్రైన్, సీసీ రోడ్ల నిర్మాణ పనులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, గుంటూరు ఆర్డీఓ కె.శ్రీనివాసరావుతో కలసి ఆకస్మిక తనిఖీ చేశారు. మొదటిగా కోవెలమూడి అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి విద్యార్థుల హాజరు, వారికి అందిస్తున్న ఆహారం, శిక్షణ వివరాలను -మిగతా 2 లో ...

స్మార్ట్ మీటర్లు తొలగించాలి

హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ

విశాలాంధ్ర-చల్లపల్లి : విద్యుత్ వినియోగదారులకు అమరుస్తున్న అదాని స్మార్ట్ మీటర్లను వెంటనే తొలగించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ డిమాండ్ -మిగతా 2 లో ...

కర్షకులు, కార్మికుల ర్యాలీని జయప్రదం చేద్దాం -3లో..

నేటి నుంచి వైద్య నిపుణుల జాతీయ సదస్సు - 5లో..

కాలనీలకు ఇళ్ళ పట్టాలివ్వాలి

వివరాలు 5 లో ...

26న మహా ప్రదర్శన, ధర్నా

జయప్రదం చేయండి... ఏపీ రైతు సంఘం

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండల కేంద్రమైన రొంపిచర్లలో బుధవారం ఏఐకేఎస్, ఏఐటీ యూసీ, సీపీఐ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 26న పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే మహా ప్రదర్శన, ధర్నా కార్యక్రమంలో రైతులు, కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలంటూ సీపీఐ, రైతు సంఘం నాయకులు, కార్యకర్తలు గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నాయని అన్నారు. అన్ని రైతు సంఘాలు సంవత్సరము పాటు ఢిల్లీలో ఉద్యమాలు చేయడం వలన కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేసి, జాతికి క్షమాపణ చెప్పిందని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర -మిగతా 2 లో ...

విలేకరులు కావలెను

ఎన్టీఆర్ జిల్లాలో ఈ క్రింది ప్రాంతాల్లో విలేకరులుగా పని చేయుటకు అభ్యర్థులు కావలెను. కనీస విద్యార్హత ఇంటర్. స్థానిక పరిస్థితులపై కనీసం అవగాహన కలిగి ఉండాలి. తెలుగు భాషలో ప్రావీణ్యం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

జగ్గయ్యపేట, జగ్గయ్యపేట రూరల్, వత్సవాయి, పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం, మైలవరం, రెడ్డిగూడెం, వీరులపాడు, నందిగామ, జి.కొండూరు

సంప్రదించండి..

విశాలాంధ్ర దినపత్రిక

విశాలాంధ్ర ప్రధాన కార్యాలయం,
చంద్రంబిల్డింగ్స్, చుట్టుగుంట, విజయవాడ – 520004.

ఫోన్ :8886782790, e-mail: visalvja@gmail.com

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల వాగ్దానాన్ని అమలు చేయాలి

సమయంలో చంద్రబాబు నాయుడు పట్టణాలలో 2, గ్రామాలలో 3 సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి రూ.4 లక్షలు ఇంటి నిర్మాణానికి ఇస్తామని వాగ్దానం చేశారని, దీనిని సీపీఐగా స్వాగతిస్తున్నామని అన్నారు. అయితే తక్షణమే ఆ వాగ్దానాన్ని అమలు జరపడంతో పాటు పెరిగిన ఇనుము, ఇటుక, కంకర ధరల దృష్ట్యా ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని కోరారు. పేదలకు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 18న చేపట్టిన సచివాలయాల్లో అర్జీలు అందజేసే కార్యక్రమం నెలాఖరు వరకు జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా అన్ని సచివాలయాల్లో అర్హులైన అర్జీదారుల చేత అర్జీలు అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. గత ప్రభుత్వం పట్టణాలలో సెంటు, గ్రామాలలో సెంటున్నర స్థలం ఇచ్చిందని, కానీ ఇంటి నిర్మాణానికి కావాల్సిన ఆర్థిక సాయం చేయలేదన్నారు. ఇచ్చిన స్థలం కూడా ఊరికి దూరంగా క్వారీలు, కుంటల్లో ఇచ్చారని అన్నారు. కూటమి ప్రభుత్వమైన నివాసయోగ్యమైన ప్రాంతాలలో పేదలకు స్థలం వచ్చి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి మాట్లాడుతూ గుంటూరు నగరంలో దాదాపు అన్ని సచివాలయాల్లో అర్జీదారులతో పెద్దఎత్తున అర్జీలు అందజేసే కార్యక్రమం కొనసాగుతోందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి ఎన్నికల హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి పేదకు ఇంటి స్థలం వచ్చేవరకు సీపీఐ పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేడా హనుమంతరావు, నగర కార్యవర్గ సభ్యులు ఎన్.దేవా నాయక్, స్థానిక సీఆర్ నగర్ సీపీఐ నాయకులు మేరి, మస్తాన్, మౌలాలి, ఖాసీంబి, హుస్సేన్ బి తదితరులు పాల్గొన్నారు.

శివ నాగరాజు కాలనీలో:

గుంటూరు నగరంలోని అర్హులైన పేదలకు రెండు సెంట్లు స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని కోరుతూ స్థానిక శివ నాగరాజు కాలనీ 159వ సచివాలయంలో పూర్తి చేసిన దరఖాస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, 54వ డివిజన్ కార్యదర్శి రాగం నాగరాజు, 48వ డివిజన్ కార్యదర్శి విరిగినేని వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు తొలగించాలి

చేశారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా బుధవారం చల్లపల్లిలోని విద్యుత్‌శాఖ కార్యాలయం ముందు రైతులతో కలిసి ధర్నా చేశారు. ఈ మేరకు విద్యుత్‌శాఖ ఏఈ నాగమల్లేశ్వరరావుకు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం సురేంద్రనాథ్ బెనర్జీ మాట్లాడుతూ వారం రోజుల నుండి వినియోగదారుల అనుమతి లేకుండా వ్యాపార సంస్థలకు అదాని స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని, తర్వాత గృహాలకు, వ్యవసాయానికి సైతం మీటర్లు బిగించే యోచనలో ప్రభుత్వం ఉందని ఈ విధానాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ, రైతు సంఘం పూర్తిగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసు కోవాలని డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వం ఈ విధానాన్ని ప్రవేశపెట్టిన పుడు సీపీఐ, రైతు సంఘంగా తాము వ్యతిరేకించామని, అప్పుడు మద్దతు ఇచ్చిన కూటమి నాయకులు ఇప్పుడు ఆ విధానానికి వంతపడటం ఎంతవరకు సమంజస మని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాలలో విద్యుత్ శాఖ మంత్రి సభ సాక్షిగా స్మార్ట్ మీటర్లు బిగించమని పేర్కొన్నప్పటికీ, మంత్రి మాటలకు విరుద్ధంగా స్మార్ట్ మీటర్ల బిగించే ప్రక్రియ జరుగుతుందని దుయ్య బట్టారు. స్మార్ట్ మీటర్ల ప్రక్రియను వెనక్కి తీసుకోకుంటే భారత కమ్యూనిస్టు పార్టీ, రైతు సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, రైతు సంఘం నాయకులు చంద్ర సుబ్బారావు,కొర్రపాటి ముఖర్జీ, గోగినేని రత్తయ్య, మల్లు పెద్ది బోసు, సీపీఐ నాయకులు అల్లూరి బాబురావు, డొక్కు శ్రీనివాసరావు, కొల్లూరి శ్రీధర్ నక్క శ్రీను, నాగమల్లి, సిద్ద బత్తుల వాసు, పెన్మచ్చ రాజారత్నం, స్మార్ట్ మీటర్ల బాధితులు పట్నాల రాజా, కే రవి తదితరులు పాల్గొన్నారు.

26న మహా ప్రదర్శన, ధర్నా

కల్పించాలని అన్నారు. స్వామినాథన్ కమీషన్ సిఫార్సులను అమలు చేయాలని అన్నారు. వ్యవసాయ నల్లచట్టాలు రద్దు కోసం రైతు సంఘాలు చేపట్టిన ఉద్యమం ఈ నెల 26న నాలుగు సంవత్సరములు పూర్తయి 5వ సంవత్సరములోకి అడుగుపెడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 26న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మహా ప్రదర్శన, నిరసన కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన కార్మిక చట్టాలను రద్దు చేయాలని అన్నారు. అనంతరం గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎ.మారుతీవరప్రసాద్, ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణరాజు, మండల కార్యదర్శి రొడ్డా అంజిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు పాఠకులను ఆకర్షించేలా ఉండాలి

విశాలాంధ్ర-విజయవాడ: జనాభా పెరుగుతున్న నిష్పత్తిలో కొత్త గ్రంథాలయాలు ఏర్పాటు కావడం లేదని, ఉన్న కొద్దిపాటి గ్రంథాలయాలకు నేటికాలంలో విద్యార్థులు ఆశించిన సంఖ్యలో రావడం లేదని ఇలాంటి సమాజంలో గ్రంథాలయాలు పాఠకులను ఆకర్షించేలా ఉండాలి జీకేఆర్ పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షుడు గోళ్ళ నారాయణరావు అన్నారు. బుధవారం విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ నిర్వహణలో జాతీయ పుస్తక వారోత్సవాల్లో భాగంగా జరిగిన సభకు ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సశ్రీ మాట్లాడుతూ నేటి సమాజంలో యువతరం పాఠ్యపుస్తకాలకే పరిమితమవుతూ గ్రంథాలయాల ద్వారా లభించే విశేష జ్ఞానానికి, సృజనకి దూరమవుతోందన్నారు. 'గ్రంథాలయాలు-సమాజం' అంశంపై ఆయన మాట్లాడుతూ అటు ప్రభుత్వాలు, ఇటు ప్రజలు ఇటీవలి కాలంలో గ్రంథాలయాలను నిర్లక్ష్యం చేయడం నాగరిక సమాజానికి ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రంథాలయాలను పూర్వ వైభవం రావాలని లక్ష్మి ఆకాంక్షించారు. ప్రజాశక్తి బుక్ హౌస్ లక్ష్మయ్య స్వాగతం పలికారు. ప్రచురణకర్తలు పల్లవి వెంకటనారాయణ, జె. పి.పబ్లికేషన్స్ ప్రసాద్, దివి కుమార్, డా.గుమ్మా సాంబశివరావు, పేరిశెట్టి శ్రీనివాసరావు, సుంకర నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

శ్లాబ్ విధానం తొలగించాలి

మాట్లాడుతూ 8 గంటల దినాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్రనాథ్, ఉప ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు. అనంతరం యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో పాటు నూతన కమిటిని ఎన్నుకున్నారు.

నూతన కమిటీ: గౌరవ అధ్యక్షుడుగా రావులపల్లి రవీంద్రనాథ్ ,రాష్ట్ర అధ్యక్షుడుగా ఆర్.ఎం.సుభాని, ప్రధాన కార్యదర్శిగా వై. అప్పారావు, కార్యనిర్వాహక అధ్యక్షుడుగా శబరి నాథ్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడుగా ఎస్.వెంకటసుబ్బయ్య, కోశాధికారిగా ఎల్.అనసూయ, ఉపాధ్యక్షులుగా అశోక్ కుమార్, సల్మాన్ రాజ్,ఆనంద్, సహాయ కార్యదర్శిగా ఎస్ దాని, కమిటీ సభ్యులుగా వై.సుధాకర్, దిలీప్, మహేందర్ రెడ్డి, నాగరాజు, శ్రీధర్, ప్రశాంత్, సాంబ, యుగంధర్, వెంకటేశ్వరరావు, రాజశేఖర్, బ్రహ్మం ఉన్నారు.

ఆహారంలో నాణ్యత ఉండాలి

అంగన్‌వాడీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఉదయం పిల్లలకు అందించిన ఆహారం వివరాలు తెలుసుకొని వంట గది, దాని పరిసర ప్రాంతాన్ని పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి, వారి ఎత్తు బరువులను నమోదు చేస్తున్న రిజిస్టర్లను పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. కలెక్టర్ స్వయంగా పిల్లలకు ఆట వస్తువులను పంపిణీ చేసి వారు నేర్చుకున్నటువంటి రైమ్స్ వినిపించమని కోరారు. బోర్డులలోని జంతువులు, కూరగాయల బొమ్మలను చూపి వాటిని ఆంగ్లంలో పలకమని పిల్లలను కోరారు. పిల్లలకు ప్రతి నిత్యం వారికి అర్థమయ్యే రీతిలో బోధించాలని అంగన్‌వాడీ టీచర్ నవనీతంకు కలెక్టర్ సూచించారు. చిన్నపిల్లలకు ఐక్యూ పెరిగే విధంగా వస్తువుల పేర్లను, రంగులను వారు బాగా గుర్తుకుతెచ్చుకునే విధంగా సున్నితంగా బోధించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రం వద్ద ప్రభుత్వం సూచించిన విధంగా పోషణ్ వాటికలలో భాగంగా మొక్కలు నాటడం, రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రెక్చర్ పనులు పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కోవెలమూడి గ్రామానికి సమీపంలోని చెరువు వద్ద నాటిన ప్లాంటేషన్‌ను పరిశీలించి వాటిని సంరక్షించి వాటి పెరుగుదలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శంకర్‌కు సూచించారు. అనంతరం ముట్లూరులో నిర్మాణంలో ఉన్న క్యాటిల్ షెడ్‌ను కలెక్టర్ పరిశీలించి లబ్దిదారు పి.సుధాకర్‌తో మాట్లాడారు. మధ్యాహ్న భోజనాన్ని ఆరగిస్తున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి భోజనం నాణ్యతను పెంచాలని అన్నారు. అనంతరం సచివాలయ సిబ్బందితో బ్యాంక్ అకౌంట్ల ఈకేవైసీకి సంబంధించి సర్వే, గృహాల జియో ట్యాగింగ్ పనుల పురోగతిపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ, డ్వామా పీడీలు విజయలక్ష్మీ, శంకర్, డీఈఓ రేణుక, ఎంపీడీఓ రమేష్ బాబు, డిప్యూటీ తహశీల్దార్ దరియావలి, పంచాయితీ సెక్రెటరీ సవిత, అడిషనల్ సీడీపీఓ విజయ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

23, 24 తేదీల్లో ఓటర్ల జాబితా సవరణ

అర్హత గల ఓటర్లు అనగా 18 సంవత్సరాలు నిండిన లేదా 1-1-2025 నాటికి 17 సంవత్సరాలు దాటి 18వ సంవత్సరం వచ్చే భావి ఓటర్లను జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. రాజకీయ పార్టీలు వారి బూత్ స్థాయి ఏజెంట్లను కూడా ప్రత్యేక శిబిరాల్లో భాగస్వాములు చేయాలన్నారు. ఆ విధంగా వచ్చిన క్లెయిములు, అభ్యంతరాలను వచ్చే డిసెంబరు నెల 23,24 తేదీలలోగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. వచ్చే జనవరి 1వ తేదీన ఓటర్ల జాబితాను అన్ని విధాల పరిశీలించడం జరుగుతుందన్నారు. డేటా బేస్లు తాజా సమాచారంతో రూపొందించి చివరి ప్రచురణకు ఎన్నికల సంఘం అనుమతి కోరడం జరుగుతుందన్నారు. వచ్చే జనవరి 6వ తేదీన ఫోటో ఓటర్ల జాబితా చివరి ప్రచురణను ప్రకటించడం జరుగుతుందన్నారు. బీఎస్పీ ప్రతినిధి బాలాజీ మాట్లాడుతూ హిందూ, హైనీ విద్యా సంస్థల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో 2000 లకు మించి ఓటర్లు ఉన్నారని వాటిని ఇతర పోలింగ్ కేంద్రాలకు మార్చాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్వో కె. చంద్రశేఖరరావు, మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు ఆర్డీఓలు కే. స్వాతి, జి. బాలసుబ్రహ్మణ్యం, షారోన్, బిజెపి, సిపిఎం, బీఎస్పీ వైఎస్ఆర్సిపి ప్రతినిధులు పంతం వెంకట గజేంద్ర రావు, కోడాలి శర్మ, బాలాజీ, షేక్ సిలార్ దాదా, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారి లక్ష్మీనారాయణ, సాంకేతికులు సుధా తదితరులు పాల్గొన్నారు.

నాగేశ్వరరావుకి నివాళులు

విశాలాంధ్ర-విజయవాడ: ఇటీవల మరణించిన సీపీఐ 35వ డివిజన్ సభ్యులు యలమంచిలి నాగేశ్వరరావుకి సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. నాగేశ్వరరావు సంస్మరణ సభ పెజ్జోనిపేటలోని అతని నివాసం వద్ద బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి నాగేశ్వరరావు ఎంతో కృషి చేశారని చెప్పారు. పార్టీ కార్యక్రమాల్లో చురుక్కుగా పాల్గొని తనకు ఇచ్చిన బాధ్యతను క్రమశిక్షణతో నిర్వర్తించే వారని కొనియాడారు. నాగేశ్వరరావుకి నివాళులర్పించిన వారిలో యువజన నాయకులు లంక గోవిందరాజులు, స్థానిక డివిజన్ కార్యదర్శి పోలిమేర తాతారావు సహాయ కార్యదర్శి గాజులపల్లి రామకృష్ణ, స్థానిక సీపీఐ సభ్యులతో పాటు జ్యోతి,ప్రసాదు, శంకర్,అమ్రేష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎయిర్ బీఎన్‌బీపై సారా అలీ ఖాన్ ప్రత్యేకమైన వెల్‌నెస్, యోగా రిట్రీట్

విశాలాంధ్ర-విజయవాడ: బాలీవుడ్ నటి, ఫిట్నెస్ కోచ్ సారా అలీ ఖాన్ మొదటిసారిగా భారతదేశంలోని గోవాలోని నిర్మలమైన ఎయిర్ బీఎన్‌బీలో నలుగురు అతిథుల బృందం కోసం ప్రత్యేకమైన వెల్నెస్ యోగా రిట్రీట్ ను నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎయిర్ బీఎన్‌బీ గోవా టూరిజం డిపార్ట్‌మెంట్ మెమోరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్ (ఎంఓయు) చేసుకుంది. ఈ సందర్భంగా ఎయిర్ బీఎన్ బీ జనరల్ మేనేజర్ అమన్ ప్రీత్ బజాజ్ మాట్లాడుతూ సూర్యోదయ వేళ, పచ్చటి ప్రకృతి నడుమ ఈ వైభవోపేత కార్యక్రమం జరుగుందని తెలిపారు. ఈ రిట్రీట్ అత్యుత్తమ మానసికోల్లాసం కలిగించేలా తీర్చిదిద్దబడిందన్నారు. ఇది ఒకరి సంపూర్ణ ఆరోగ్యంను పెంపొందించుకోవడానికి, విశ్రాంతి తీసుకోవడానికి సరైన నేపథ్యాన్ని అందిస్తుందన్నారు. ఫిట్ నెస్ పట్ల తన అంకితభావాన్ని సమతుల్యం చేసుకోవడంలో పేరుగాంచిన సారా ఇప్పుడు గోవాలో ఈ రిట్రీట్ కోసం ఎయిర్ బీఎన్‌బీకి ఆరోగ్యం, యోగా పట్ల తనకున్న అభిరుచిని తీసుకువస్తోందన్నారు. అతిథులు అద్భుతమైన ప్రకృతి-ప్రేరేపిత అభయారణ్యంలో సారాతో కలిసి యోగా సాధన చేయడం ఆనందిస్తారని, సారా యొక్క వ్యక్తిగత వెల్నెస్ పద్ధతులు గురించి తెలుసుకుంటారన్నారు. గోవాలో ఎయిర్ బీఎన్‌బీలో మాత్రమే జరిగే ఈ ప్రత్యేక వెల్నెస్ యోగా రిట్రీట్ లో ప్రకృతి అందాల నడుమ, మనస్సు, శరీరం ఒక నూతన వెల్ నెస్ ప్రోగ్రాం గా రూపొందించమని చెప్పారు.

లారీ ఓనర్స్ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-విజయవాడ: లారీ ఓనర్స్ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై.ఈశ్వరరావు అన్నారు. అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లుగా రవాణా రంగం కుదేలు అయిందన్నారు. డీజిల్, పెట్రోల్ పెరగటం, గ్రీన్ ట్యాక్స్, తదితర పన్నులను భారీగా పెంచటంతో లారీ ఓనర్స్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. రాష్ట్రంలో దాదాపు 90 సంఘాలు ఉన్నాయని వాటన్నింటినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేసి తమ సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. గతంలో ఆంధ్రప్రదేశ్ వాహనాలు ఈ-ప్రగతి సాఫ్ట్‌వేర్‌లో ఉండేదని, ఇప్పుడు కేంద్రం ప్రభుత్వానికి చెందిన 'వాహన్' సాఫ్ట్‌వేర్‌కి మార్చారని చెప్పారు. దీంతో ఏపీకి చెందిన వాహనాలపై ఇతర రాష్ట్రాల్లో భారీగా జరిమానాలు వేసి వేధిస్తున్నారని పేర్కొన్నారు. తమ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

లారీని ఢీకొన్న బైక్ : ఒకరి మృతి

విశాలాంధ్ర-గన్నవరం : మండలంలో బుధవారం లారీ బైక్ ఢీకొన్న ఘటనలో ఒకరు మృతిచెందారు. సీఐ శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం చిన్న అవుటుపల్లి పిన్నమనేని సిద్ధార్థ హాస్పటల్ వద్ద ఆగి ఉన్న లారీని బైక్ ఢీకొనగా యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. సీఐ ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

పేదలకు అండగా సీఎం సహాయ నిధి : ఎమ్మెల్యే యార్లగడ్డ

విశాలాంధ్ర-గన్నవరం : ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. ఆత్మకూరు గ్రామానికి చెందిన మస్తాన్ వలికి సీఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ.1,13,265 సీఎంఆర్ఎఫ్ చెక్కును, సూరంపల్లికి చెందిన కొప్పుల సుశీలకు సీఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ.2,00,000 చెక్కును కుటుంబ సభ్యులకు బుధవారం ఎమ్మెల్యే అందజేశారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం : పద్మావతి

విశాలాంధ్ర-గన్నవరం : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం సూపర్వైజర్ నాగ పద్మావతి అన్నారు. బుధవారం గన్నవరం మండలం లోని కేసరపల్లి జడ్పీ యూపీ స్కూల్ స్కూల్లో బాలికలకు బాలల సంరక్షణ పై అవగాహన సదస్సు నిర్వహించారు బాలలను లైంగిక వేధింపులు బాల్య వివాహాలు భిక్షాటన చేయిస్తే కఠిన శిక్ష విధించబడుతుందని సూచించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

104 సిబ్బంది సమస్యల పరిష్కరించాలి

విశాలాంధ్ర-కూచిపూడి : సుదీర్ఘ కాలంగా సమస్యలఒడిలో కొట్టుమిట్టులా డుతున్న 104 సిబ్బంది పరిష్కారానికి తమవంతు సహకారంగా సర్పంచులు కూడా మద్దతు ఇవ్వాలని మొవ్వ మండల 104 సిబ్బంది కోరారు. దీనిలో భాగంగానే మొవ్వ మండలం పెదపూడి గ్రామంలో బుధవారం 104 సంచార వైద్యశాల డీఈవో కైలా కోమలి, డ్రైవర్ పి రవీంద్ర కుమార్ సర్పంచ్ తాతా రజనీకి ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రజని మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం ఎల్లవేళలా అందజేస్తామని హామీ ఇచ్చారు.

మహిళలను ఢీకొన్న బైక్

విశాలాంధ్ర-పమిడిముక్కల: ముళ్ళపూడి-హనుమంతపురం మార్గమధ్యంలో వీరంకిలాకు వైపు నడిచి వెళ్తున్న చీలి సునీత నీ ఎదురుగా వేగంగా బైకు ఢీ కొట్టడంతో తలకు చేతికి కాళ్ళకు తీవ్రగా యాలతో వైద్యశాల లో చికిత్స పొందుతున్నట్లు ఎస్ఐ శ్రీను తెలిపారు. మహిళను వైద్యశాల కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీను తెలిపారు

విద్యార్థినిలతో అసభ్యకరంగా ప్రవర్తిస్తే చర్యలు

విశాలాంధ్ర-గుడివాడ : విద్యార్థినిలు ప్రత్యేకంగా మీ పై ఎవరైన అసభ్య కరంగా, అనైతికంగా ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే శక్తి టీమ్‌కు తెలియజేయాలని 1టౌన్ శక్తి టీమ్ పోలీసులు గూడపాటి శిరీషా, నాగమణిలు అన్నారు. బుధవారం కృష్ణాజిల్లా ఎసిపి గంగాధరరావు ఆదేశాల మేరకు గుడివాడ ఇన్‌చార్జి డిఎస్పి ఎండి అబ్దుల్ సుభాన్ పర్యవేక్షణలో 1టౌన్ సిఐ కందపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 1టౌన్ పరిధిలోని మహిళా కళాశాల, ఇతర స్కూల్స్ బాలికలకు తీసుకోవలసిన జాగ్రత్తలపై 1టౌన్ శక్తి టీమ్ పోలీసులు గూడపాటి శిరీషా, నాగమణిలు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డయల్ నెంబర్ 112కు ఏదేని ఫిర్యాదును చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి టీమ్ సభ్యులు మహిళా కానిస్టేబుల్ కళాశాల సిబ్బంది, పాల్గొన్నారు.

కర్షకులు, కార్మికుల ర్యాలీని జయప్రదం చేద్దాం

-ప్రజా సంఘాల నాయకులు

విశాలాంధ్ర-పెనమలూరు : ఈ నెల 26న జరిగే రైతులు కార్మికులు ర్యాలీ సభని జయప్రదం చేయాలని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. పోరంకిలో కామ్రేడ్ మానికొండ సుబ్బారావు అండ్ సూర్యవతి, కార్మి కుల కార్యాలయంలో కార్మిక సంఘాలు, రైతు సంఘాలు కలిపి రౌండ్ టేబుల్ సమావేశంను నిర్వహించారు. మండ లం కౌలు రైతు సంఘం కార్యదర్శి మాదు నాగేశ్వరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కౌలు రైతుసంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగా రావు, సీపీఐ కృష్ణాజిల్లా నాయకులు మున్నంగి నరసింహా రావు. మండల సిఐటియు కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు నాయకులు పాల్గొన్నారు.. పంచకర్ల మాట్లాడుతూ రైతులు కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర ప్రభుత్వం రైతులను చిన్నచూపు చూస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగించడానికి సిద్ధపడుతుంద న్నారు. కార్మికులు సంపాదించుకున్న చట్టాల్ని నీరు కారుస్తున్న ఈ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 26 తారీకు బందరులో తలపెట్టిన ర్యాలీ సభకి కర్షకులు, కార్మికుల పెద్ద ఎత్తున రావాలని పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా నాయకులు మున్నంగి నరసింహారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం బాదుడే బాదుడని ప్రచారం చేసిన తెలుగు దేశం ప్రభుత్వం నేడు స్మార్ట్ మీటర్లని, ఉచిత ఇసుక ఊసే లేదు, జిల్లా తారు రోడ్లు కూడా టోల్ గేట్లు పెడతామని చెప్పడం దారుణమన్నారు. సిఐటియు పెనమలూరు మం డల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడుతూ మన పూర్వీకులు అనేక పోరాటాల ఫలితంగా 44 కార్మిక చట్టాలు సంపాదించుకుంటే వాటిలో కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ నాలుగు కోట్లుగా మార్చి వెన్నుముక లేని చట్టాలుగా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండలం నాయకులు పుసులూరి సత్యనారాయణ, ప్రజానాట్యమండలి నాయకులు చొప్పవరపు రత్నకర్ర, సిఐటియూ మండలం మస్తాన్‌వలి, తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు అధ్యక్షురాలు వై సరళ, తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు నాయకులు వెంకటరెడ్డి వాటపల్లి శ్రీరాములు, పెనమలూరు మండలం మత్స్య కార్మికుల సంఘం అధ్యక్షులు కిలారి ప్రసాద్ బుడ్డియ్య, ఆటో వర్కర్స్ యూనియన్ మండల నాయకులు వాటపల్లి ఇజ్రాయిల్, సిఐటియు నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం : రైల్వే జీఎం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాలను కల్పించటంతో పాటు పలు రైల్వేస్టేషన్‌ల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా పనులను వేగవంతం చేయాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ డివిజన్ అధికారులకు సూచించారు.బుధవారం రైల్వే జీఎం విజయవాడ డివిజన్లోని గూడూరు-నెల్లూరు- విజయవాడ సెక్షన్‌ల్లో డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) నరేంద్ర పాటిల్,ఇతర ఉన్నతాధికారు లతో కలసి తనిఖీలు నిర్వహించారు.ముందుగా గూడూరు,నెల్లూరు రైల్వే స్టేషన్‌లో తనిఖీని ప్రారంభించి, స్టేషన్‌లో అందుబాటులో ఉన్న ప్రయాణికుల సౌకర్యాలు,సదుపాయాలపై సమీక్షించారు. స్టేషన్‌మాస్టర్ కార్యాలయాన్ని,పరిసర ప్రాంగణాన్ని పరిశీలించారు. రైల్వే స్టేషన్‌లో నూతన రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ పోస్ట్ (ఆర్‌పిఎఫ్)ను జీఎం ప్రారంభించారు. నెల్లూరు రైల్వే స్టేషన్‌లో పెద్ద ఎత్తున్న కొనసాగుతున్న పునరాభివృద్ధి పనులను పరిశీలించారు. చీరాల రైల్వేస్టేషన్‌ను పరిశీలించిన ఆయన ప్రయాణికుల సౌకర్యాలపై ఆరాతీశారు. స్టేషన్‌లో నూతన రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ పోస్ట్ ను ప్రారంభించి మొక్కలు నాటారు.

రైలు నుండి జారిపడి ఒకరి మృతి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైలు నుంచి జారీ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.వారు తెలిపిన వివరాలు ప్రకారం కొండపల్లి -చెరువు మాధవరం సమీపంలో గుర్తు తెలియన వ్యక్తి(54) రైలు నుండి జారీ పడి మృతి చెంది ఉండగా తమకు సమాచారం అందజేశారన్నారు.ఘటనా స్థలంకు వెళ్ళి పరిశీలించగా మృతుడు ఎత్తు 5.5తో చామనఛాయ రంగులతో తెలుపు రంగు చెక్స్ షర్టు,గ్రీన్ కలర్ ఫ్యాంటు ధరించి ఉన్నాడు.రైలు నుండి పడిఓవటంతో తలకు బలమైన గాయమై అక్కడిక్కడే మృతి చెందినట్లు ఉన్నాడు. ఎటువంటి ఆధారాలు లభించకపోవటంతో అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిఆరు.ఎవరికైనా వివరాలు తెలిసినట్లయితే రైల్వే పోలీస్ స్టేషన్‌లో గాని, 8897156153, 0866-2576006 సంప్రదించాలని కోరారు.

వైసీపీ నాయకుడిపై ఛీటింగ్ కేసు

విశాలాంధ్ర-కంచికచర్ల: తీసుకున్న భయాన డబ్బులు తిరిగిఇవ్వమని అడిగినందుకు కీసర గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు, జడ్పిటిసి భర్త వేల్పుల రమేష్ తనపై దాడి చేశాడని కీసర గ్రామానికి చెందిన బాధితుడు అంగిరేకుల రాంబాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుని ఫిర్యాదు మేరకు వేల్పుల రమేష్‌పై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి రాజు బుధవారం తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు పొలం కొనుక్కునేందుకు ఆరేళ్ల క్రిందట కీసరకు చెందిన రాంబాబు, రమేష్‌ను సంప్రదించగా అమ్మకానికి తన బంధువుల పొలాన్ని చూపించి బయాన రూ.5.5 లక్షలు ఇప్పించారు. తర్వాత పలుమార్లు రూ.11.75 లక్షలు చెల్లించాడు. పొలం రిజిస్ట్రేషన్ చేయించమనిపలుమార్లు అడుగగా కాలయాపన చేస్తున్నాడే తప్ప రిజిస్ట్రేషన్ చేయించడం లేదని పేర్కొన్నాడు పొలం అమ్మకుదారుల ను సంప్రదించగా రమేష్ ఇప్పటి వరకు ఎలాంటి సొమ్ములు తమకు ఇవ్వలేదని యజమానులు తెలపడం తో భయానా ఇచ్చిన సొమ్ములు తిరిగి ఇవ్వాలని పలుమార్లు అడిగినా వాయిదాలు వేస్తున్నాడే తప్ప సొమ్ములు రాంబాబుకు ఇవ్వలేదు. పెద్ద మనుషుల దగ్గర పంచాయితీ పెట్టిన నిష్ఫలమే అయింది. మంగళవారం సాయంత్రం రాంబాబును రమేష్ ఇంటికి పిలిపించి తీవ్ర ఆగ్రహంతో నీకెంత ధైర్యం నా పైనె పంచాయితీ పెడతావా అంటూ దాడి చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని బాధితుడిని బయటకు తీసుకువచ్చి నట్లు పోలీసులు తెలిపారు. బాధితు డు రాంబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వేల్పుల రమేష్ పై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజు తెలిపారు.

జాడలేని కొడాలి నాని ?

- ప్రజల పక్షన పోరాటం చేయడానికి ప్రతిపక్షం లేకపోతే ఎలా ?
- ఇపుడు మున్సిపల్ ఎన్నికలు జరిగితే 36 వార్డులు ఏకగ్రీవమేనా ?
- వైసీపీ కార్యకర్తలకు అండగా ఉండే నాయకుడు కరువు
- పార్టీ కార్యాలయం లేక ఇబ్బందులు

విశాలాంధ్ర-గుడివాడ : 20 సంవత్సరాలుగా గుడివాడ ఎమ్మెల్యేగా ఉండి, ఒకసారి మంత్రి పదవిని కూడ చెప్పాటిన మాజీ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఓటమిని ఛవి చూసిన నాని గుడివాడ నియోజకవర్గ ప్రజలకు, కర్యకర్తలకు దూరం అయి 5నెలలు కావస్తుంది. కొడాలి నాని వైసిపి పార్టీలో కోనసాగుతున్నడా లేడా అని కూడ ప్రజలు బహటంగానే చర్చికుంటున్నారు. ఏ ప్రభుత్వనికైన ప్రతి పక్షం లేక ప్రజలకు పూర్తిస్థాయిలో న్యాయం జరగదనేది వాస్తవం. 2019లో జరిగిన ఎన్నికల్లో ప్రజలు వైసిపి పార్టీకి ఏకంగా 151 సీట్లు ఇచ్చారు. దానివల్ల ప్రజలకు న్యాయం జరగడం లేదని వైసిపి ప్రభుత్వం ఒంటేంద పోకడలకు వెళ్ళేతుందని అనాడు ప్రతిపక్ష పార్టీలు విమర్శించడం మనందరికి తెలిసిన విషయం. నేడు కూటమి ప్రభుత్వనికి 164 సీట్లును ప్రజలు కట్టబెట్టారు. నేటి వరకు కూటమి ప్రభుత్వం అంతో, కొంతో ప్రజలకు అనుకులమం గానే పాలన సాగిస్తుంది. గుడివాడ నియోజకవర్గం విషయానికి వస్తే మాజీ మంత్రి కొడాలి నాని 20సంవత్సరాలు ఏకదాటిగా గుడివాడకు ఎమ్మెల్యేగా, మంత్రిగా కూడ పనిచేశారు. అయన పేరు చెబితే మన రాష్ట్రంలోనే ఇతర రాష్ట్రలలో సైతం మాస్, బూతుల ఎమ్మెల్యేగా పేరును తెచ్చుకున్నారు. అలాంటి కొడాలి నానిపై ఎన్ఆర్ఐ గుడివాడకు చెందిన వెనిగండ్ల రాము 53వేల మేజార్టీతో గెలవడం జరిగింది. ఓట్ల లెక్కింపు సమయంలో 2వ రౌండ్‌లోనే ఓటమి తెలుసుకుని కొడాలి బయటికి రావడం జరిగింది. అనాటి నుండి కొడాలి నాని గుడివాడలో కొన్ని రోజులు మాత్రమే తన ఇంటిలో ఉండి కూడ మౌనంగా ఉన్నారు. గత 4 నెలల నుండి గుడివాడలో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. ఒక సందర్భంలో విజయవాడలోని వైసిసి ప్రదాన కార్యాలయంలో ప్రెస్‌లో మాట్లాడం జరిగింది. అయితే ఇటీవల కొంత మంది పార్టీ కార్యకర్తలు మరణించినప్పటికి రాలేదు. పార్టీ కర్యకర్తలకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండవలసిన సమయంలో కూడ లేకపోవడంతో కార్యకర్తలు అయెమాయిలో ఉన్నారు. పార్టీ కార్యాలయం అయిన ఉంటే కర్యకర్తలు అక్కడుకు వచ్చి ఉండేవారు. గుడివాడ చరిత్రలో 4సార్లు గెలిచిన ఎమ్మెల్యే కొడాలి నాని, 53వేల మేజార్టీతో గెలిచిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాములు ఇప్పటికి రికార్డులు సృష్టిస్తే, త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డులు కూటమి గెలుసుకుని రికార్డు సృష్టించడం జరుగుతుందో ఏమో వేసి చూడాలి.

మహారాజశ్రీ విజయవాడ 7వ అదనపు డిస్ట్రిక్ట్ జడ్జి వారి కోర్టులో

E.P.No.49 OF 2023 IN O.S.No. 108 OF 2008

పిటీషన్ :
శ్రీమతి అనుగోలు లలితకుమారి (డైడ్) మరియు ఇతరులు .... పిటీషనర్స్/ డిక్రీహోల్డర్స్ మరియు
శ్రీమతి బొకనాల కమలరత్నం (డైడ్) మరియు ఇతరులు ....రెస్పాండెంట్స్/ జడ్జిమెంట్ డేటార్స్ టు :
జడ్జిమెంట్ డేటార్-2 : శ్రీమతి దేవరపల్లి ఎలిజబెత్, భర్త టి.హెన్రి పాల్సన్, క్రిస్టియన్, డోర్.నెం. 8-97, నియర్ ఓల్డ్ బ్రిడ్జి, నెహ్రూనగర్, నిడమానూరు, విజయవాడ రూరల్.
జడ్జిమెంట్ డేటార్-4 : శ్రీమతి దేవరపల్లి జాన్ పాల్, తండ్రి గంగారావు క్రిస్టియన్, డోర్.నెం. 8-97, నియర్ ఓల్డ్ బ్రిడ్జి, నెహ్రూనగర్, నిడమానూరు, విజయవాడ రూరల్.
పై నెంబర్ ఎగ్జిక్యూషన్ పిటీషన్‌లో 2 మరియు 4వ రెస్పాండెంట్స్/ జడ్జిమెంట్ డేటార్స్ అను వారికి నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు ది. 29-11-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం గం.10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజర్ మీయొక్క ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున పై నెంబర్ గల ఎగ్జిక్యూషన్ పిటీషన్‌లో తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ : 29-11-2024
సోము కృష్ణమూర్తి, అడ్వకేట్ ఏలూరు రోడ్, డోర్.నెం. 29-37-64, విజయవాడ-2
విజయవాడ: తేది : 18-11-2024

రూ.2.75 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్

ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్

విశాలాంధ్ర-మోపిదేవి : మోపిదేవిలో స్వయం భువుగా వెలసిన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానం పార్కింగ్ ఆవరణలో దేవస్థానం నిధులు రూ.రెండు కోట్ల 75 లక్షలతో నూతన షాపింగ్ కాంప్లెక్స్, భక్తుల కోసం ఇరవై రూముల నిర్మాణ పనులు చేపట్టారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోపిదేవి దేవస్థానం ప్రాశస్త్యం రోజు రోజుకు పెరుగుతోందన్నారు. సుప్రసిద్ధ వ్యక్తులు మోపిదేవి దేవస్థానం దర్శనానికి వస్తున్నారన్నారు. ప్రతిరోజు వేలాది భక్తులు వస్తున్న నేపథ్యంలో దేవస్థానంలో సౌకర్యాల కల్పనకు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. దేవస్థానం డిప్యూటీ కమిషనరుగా బాధ్యతలు చేపట్టిన శ్రీరామ వరప్రసాద్ దేవస్థానాన్ని సక్రమ పద్ధతిలో నిర్వహిస్తారనే విశ్వాసం ఉందన్నారు. దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, చల్లపల్లి దేవాలయాల ఈవో దాసరి శ్రీరామ వరప్రసాదరావు మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం దేవస్థానంలో విస్తృత అభివృద్ధి కార్యక్రమాలు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ బొప్పన సత్యనారాయణ,దేవస్థాన వేద పండితులు నౌడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్య శాస్త్రి, ప్రధాన అర్చకులు బుద్ధ పవన్ కుమార్ శర్మ, ఉద్యోగులు, సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో ప్రపంచ వీక్షణం

విశాలాంధ్ర-విజయవాడ: పుస్తకం చదివితే ప్రపంచాన్నే వీక్షించిన అనుభూతి కలుగుతుందని పలువురు వక్తలు అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో ఈ నెల 14 నుంచి 20వ తేది వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. బుధవారం జరిగిన ముగింపు సభలో వక్తలు మాట్లాడుతూ అక్షర సమాజం పుట్టిననాటి నుండి గ్రంథాలు, గ్రంథాలయాలు జీవన వికాసానికి, సామాజిక పురోగతికి సోపానాలుగా ఎప్పటికీ చిరస్థాయిగానే నిలిచిపోతాయని చెప్పారు. గ్రంథాలయ శాఖ సీనియర్ లైబ్రేరియన్ శారద మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని చాలా శాస్త్రీయంగా రూపొందించి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యాసరచన, రంగోలి వంటి పోటీలతో గ్రంథాలయాల విశిష్టతను గ్రంథాలయ ఉద్యమ అవిశ్రాంత పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణ స్ఫూర్తిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆస్కీ వారి సెంటర్ ఫర్ ఇన్నోవేషన్స్ అండ్ పబ్లిక్ సిస్టం డైరెక్టర్ వల్లీ మాణిక్యం, సంస్థ సలహాదారు డాక్టర్ ఉపేందర్ రెడ్డి, దక్షిణ భారత సాంకేతిక సలహాదారు మల్లాది నగేష్‌తో పాటు విద్య, సేవ్ ది చిల్డ్రన్, బాల్ రక్షా భారత్ సంస్థలు, గ్రంథాలయ అభిమానులు పాల్గొన్నారు. పోటీలలో పాల్గొని విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమాన్ని గ్రంథాలయ యాజమాన్యాన్ని అభినందించారు.

'ఉచిత ఇసుక' బూటకం : సింహాద్రి

విశాలాంధ్ర-చల్లపల్లి : కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఉచిత ఇసుక పథకం బూటకమని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పేర్కొన్నారు. నడకుదురు, నిమ్మగడ్డ గ్రామాల నుండి ఎడ్ల బళ్ళ పై ఇసుక తోలుకొవడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ చల్లపల్లి డిప్యూటీ తహసీల్దార్ శ్రీలతకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీపురం షుగర్ ఫ్యాక్టరీ మూతపడిన దగ్గర నుండి ఎడ్లబల్లనే జీవనాధారంగా జీవిస్తున్న అనేకమంది ఇసుక ను జీవనాధారంగా మార్చుకుని జీవిస్తున్నారన్నారు. ఇసుక బల్లపై ఇసుక తోలుకునేందుకు నిషేధం విధించడంతో అనేక కుటుంబాలు ప్రతిని కోల్పోయాయని ఆవేదన వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో శీలం వెంకట సత్యనారాయణ (నానీ) నడకుదురు సర్పంచ్ గోరిపర్తి సురేష్, జుజ్జువరపు భాగ్యరావు, వేని గళ్ళ తారక జగదీష్, యడ్ల జగదీష్, అబ్దుల్ అర్షద్, కుటుంబరావు, మత్తి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సమాజం పై అవగాహన పెరగాలంటే పుస్తకాలు చదవాలి

విశాలాంధ్ర-చల్లపల్లి : సమాజంపై అవగాహన పెరగాలంటే పుస్తకాలు చదవాలని చల్లపల్లి పంచాయతీ సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి విద్యార్థులకు సూచించారు. చల్లపల్లి గ్రంథాలయంలో నిర్వహిస్తున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం బుధవారం లైబ్రేరియన్ కుంభా గణేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత కార్యక్రమంలో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. అనంతరం వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన ప్రథమ ద్వితీయ తృతీయ స్థాయిలలో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్పంచ్ కృష్ణకుమారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పుస్తకాలను చదవటం అలవాటు చేసుకోవాలని తద్వారా మేథో సంపత్తిని పెంపొందించుకోవాలని అన్నారు. కృష్ణాజిల్లా ఆర్య వైశ్య సంఘం ఆధ్యాత్మిక చైర్మన్ విస్సంశెట్టి మొగిలేశ్వర గుప్తా ఆర్థిక సహకారంతో 60 మంది పిల్లలకు సుమారు 5000 రూపాయల విలువగల బహుమతులు అందజేశారు. కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి పి.వెంకటేశ్వరరావు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత, ఎంఈఓ కేశేపల్లి దాసు, అడప గురవయ్య, బి.వాసుదేవరావు, ఎల్ నాగరాజు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో తనిఖీలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : జాతీయ ఆరోగ్య మిషన్ స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రమాదేవి, కన్సల్టెంట్ డాక్టర్ నరేంద్రలు మండలంలోని వెంట్రప్రగడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యం కోసం వచ్చిన ప్రజలను ఆసుపత్రి వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలను బుధవారం అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య పరికరాలు లేబరేటరీ మందులు ఇమ్యు గదులను పరిశీలించి వైద్య సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.వి.ఆర్ సందీప్, డాక్టర్ దివ్య కృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అగ్రిసెట్ ఫలితాల్లో ఘంటసాల విద్యార్థులకు ర్యాంకులు

విశాలాంధ్ర-ఘంటసాల: ఆచార్య ఎన్. జీ. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, లాం, గుంటూరు నిర్వహించే అగ్రిసెట్-2024 లో ఘంటసాలలో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ప్రతిభను చాటారని ప్రిన్సిపల్ డా వి. సత్యప్రియ లలిత బుధవారం హర్షం వ్యక్తం చేశారు. ఘంటసాల వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల సాధించిన అగ్రిసెట్ సీట్లు సిరివేని - ఉదయగిరి వ్యవసాయ కళాశాల భావన - భద్రేవ్ల్ వ్యవసాయ కళాశాల విఘ్నేశ్వర -ఉదయగిరి వ్యవసాయ కళాశాల హాసిని - బాపట్ల వ్యవసాయ కళాశాల నవ్యా - మార్కాపురం వ్యవసాయ కళాశాల శ్రీకర్ - తిరుపతి వ్యవసాయ కళాశాల (ఎఫ్బెట్) బ్యూలా - నైరా వ్యవసాయ కళాశాల ఉషా మాధురి- ఎచ్చెర్ల వ్యవసాయ కళాశాల సురేఖ - ఉదయగిరి వ్యవసాయ కళాశాల లావణ్య - బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు విజయం చాలా సంతోషాన్ని ఇస్తున్నట్టు కళాశాల యాజమాన్యం, భోధన, బోధనేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. హెచ్ఎం డా. వి. సత్యప్రియలలిత, వ్యవసాయ శాస్త్రవేత్త, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె. లహరి వ్యవసాయ శాస్త్రవేత్త జె. పద్మావతి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

లక్ష్మీ గణపతి దేవాలయ శిఖరపునఃప్రతిష్ట

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ గ్రామం(కృష్ణాజిల్లా)లో గ్రామపంచాయతీ కార్యాలయ సమీపంలో డాక్టర్ మండవ సుబ్బారావు బాలా త్రిపుర సుందరి దంపతులునిర్మించిన శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయ శిఖర పునః ప్రతిష్టా కార్యక్రమం బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగానిర్వహించారు. సోమవారం నుంచి దీనికి సంబంధించినక్రతువులను వేద పండితుల నడుమ మంగళ వాయిద్యాల హోరులో కొనసాగాయి. ఈ కార్యక్రమాన్ని వారి కుమారులైన మండల వేణుగోపాల్ దంపతులు, మండవ రవికుమార్ దంపతులచే నిర్వహించిన ఈ పునఃప్రతిష్టా కార్యక్రమం అనంతరం శాంతి కళ్యాణాన్ని జరిపించారు. ఈ సందర్భంగా వారి ఇంటి వద్ద అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మొవ్వ, గూడపాడు, నరసంపాలెం, మూలపాలెం, కొండవరం తదితర ప్రాంతాల నుంచే కాకుండా ఉభయ తెలుగు రాష్ట్రాలలో స్థిరపడిన గ్రామస్తులు పలువురు హాజరైనారు.

చందన డినీల్ మృతి బాధాకరం : రావి

విశాలాంధ్ర-గుడివాడ : అతి చిన్న వయస్సులో చందన డినీల్ వెంకటకుమార్ యాక్సిడెంట్‌లో చనిపోవడం బాధకరమని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక ఏజికె సమీపంలోని అన్న క్యాంటీన్‌లో చందన శ్రీనివాస్ కుమార్డు డినీల్ వెంకటకుమార్ అకాలమరణం చెందడంతో ఆయన జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు పేదలకు అన్న క్యాంటీన్‌లో భోజనలను టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్యతో కలసి రావి భోజనలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కామేపల్లి తులసీబాబు, జగన్‌మోహనరావు, వివిధ సంచంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

నేడు 'శ్రీకృష్ణ పారిజాతం' నృత్య రూపకం

విశాలాంధ్ర-కూచిపూడి : వేదాంతం రాధేశ్యాం కూచిపూడి నాట్య శిల్పారామం ఆధ్వర్యంలో గురువారం కూచిపూడి శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చినసత్యం శిష్యురాలు, ప్రవాస భారతీయురాలు డాక్టర్ శుభమరువాద(అమెరికా) విద్యార్థినులతో ప్రణవ నృత్యం నిర్వహిస్తారని కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత, ప్రముఖ నాట్య గురువులు డాక్టర్ వేదాంతం రాదేశ్యాం బుధవారం విలేకరులకు తెలిపారు. నాట్యాచార్య డాక్టర్.చింతారవిబాలకృష్ణ పాల్గొన్నారు.

కోఆర్డినేటర్లు పట్టుదలతో పనిచేయాలి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కోఆర్డినేటర్లు అందరూ గట్టి పట్టుదలతో పనిచేయాలని, రాష్ట్రంలోని రెండు ప్రాంతీయ పార్టీలు వైపిని, టిడిపి కూటమి వైఫల్యాం చెందాయన్నారు. ప్రస్తుత గడ్డు పరిస్థితుల్లో కాంగ్రెస్ దిక్కూచి అని ఈ రాష్ట్రంను అన్ని విధాల కాపాడగలిగే ఏకైక శక్తి కాంగ్రెస్‌పార్టీ అని పిసిసి ప్రధాన కార్యదర్శి, కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్చార్జ్ మార్నీడి బాబ్జి అన్నారు. కృష్ణాజిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పట్టాభి భవనం నందు బుధవారం నూతనంగా నియమితులైన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ల సమన్వయకర్తల సమావేశం గొల్లు కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ సమన్వయకర్తల నిబద్ధతతో పార్టీ అధిష్టానం పిసిసి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ సూచనల మేరకు మసలుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెడన, మచిలీపట్నం, అవనిగడ్డ, పామర్రు, పెనమలూరు, గుడివాడ, గన్నవరం తదితర నియోజకవర్గాల కార్యదర్శులు పాల్గొన్నారు. వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో నాయకులు చేరారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు, పెనమలూరు సమన్వయకర్త ధనేకుల మురళీమోహన్‌రావు, పిసిసి ప్రధాన కార్యదర్శి పామర్రు సమన్వయకర్త మొవ్వ మోహనరావు, గన్నవరం సమన్వయకర్త జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లు కృష్ణ, మచిలీపట్నం సమన్వయకర్త అబ్దుల్ మతీన్, తదితరులు పాల్గొన్నారు.

పాల సేకరణ ధర పెంచిన కృష్ణా మిల్క్ యూనియన్

విశాలాంధ్ర-కృత్తివెన్ను/బంటుమిల్లి :- పాడి రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని పాల ధరను దాదాపు 100 రూపాయలకు పెంచినట్లు యూనియన్ సభ్యులు తెలిపారు. గ్రామ పాల సంఘాల అధ్యక్షులు మల్లేశ్వరంలో బుధవారం సమావేశం నిర్వహించారు. పాలధరను పెంచినందుకు జిల్లా అధ్యక్షుడు చలసాని ఆంజనేయులు, ఎండి కొల్లి ఈశ్వరయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. పెంచిన పాల ధర డిసెంబర్ ఒకటవ తేదీ నుండి అమలులోకి వస్తుందని వివరించారు. 11 శాతం లీటరు పాలకు 92 రూపాయలు ధర చెల్లించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తర్వాత ఇచ్చే బోనస్ తో కలుపుకుని ఒక్కో లీటర్ కు వంద రూపాయలు వరకు ధర వస్తుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కృష్ణాజిల్లాలో రైతులకు పాల సేకరణ ధర పెంచినట్లు వారు తెలిపారు. విజయవాడలో వచ్చిన వరదల కారణంగా క్రిష్ణా మిల్క్ యూనియన్ యూనియన్ ఫ్యాక్టరీకి దాదాపు 70 కోట్ల వరకు నష్టం వాటిందని వివరించారు. అయినప్పటికీ రైతుల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని పాల సేకరణ పెంచినట్లు వారు తెలిపారు. అంతేకాకుండా సభ్యులకు క్షీరబందు లాంటి అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో సంఘాల అధ్యక్షులు వీరమ్మ, పుప్పాల శ్రీరామమూర్తి, పాశం శివ నాగ ప్రసాద్, సుంకర సాయిబాబు, తిరుమాని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ కాలనీవాసులకు ఇళ్ల పట్టాలివ్వాలి

విశాలాంధ్ర-దాచేపల్లి : దశాబ్దాల తరబడి నివాసం ఉంటున్న సీపీఐ కాలనీవాసులకు తక్షణమే ఇళ్ళ స్థల పట్టాలు ఇవ్వాలని సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగర పంచాయతీ పరిధిలోని నడికూడి పారి శ్రామిక వాడ సమీపంలో ఉన్న సీపీఐ కాలనీలో మంగళవారం రాత్రి సమావేశం నిర్వహించారు. హుస్సేన్ మాటా ్లడుతూ పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్ల చొప్పున స్థలాలిచ్చి వాటికి వెంటనే పట్టాలు కూడా ఇవ్వాలని కోరారు. అందులో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలతో పాటు సిమెంటు, ఇసుక, ఇనుము, ఇటుక, కంకర సహా ఉచితంగా ఇవ్వాలని పేర్కొన్నారు. సీపీఐ దాచేపల్లి మండల సెక్రెటరీ, ఏఐటీయూసీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమెర వెంకట్రావు మాట్లాడుతూ కాలనీ ప్రాంతాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రోడ్లు, విద్యుత్, తాగునీటి వసతితో పాటు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని విన్నవించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం త్వరలో తహశీల్దార్, నగర పంచాయతీ కార్యాలయాలకు వెళ్లి అర్జీలు ఇవ్వడానికి అందరూ సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. నేతలు సైదమ్మ, రామణమ్మ, బేగం, కొండమ్మ మాట్లాడారు. కాలనీలో నివాసం ఉంటున్న వంద కుటుంబాలకు చెందిన ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-మంగళగిరి : ఆపదలో ఉన్నవారికి సహాయ సహకారాలు అందించడంలో విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ ముందుం టుందని ట్రస్ట్ ఫౌండర్ కాగితాల స్వాతి గౌడ్ అన్నారు. బుధవారం వేమూరి మండలం దొనేపూడి గ్రామానికి చెందిన ఆరుమళ్ళ హర్ష అను ఐదు సంవత్స రాల బాబుకి రెండు కిడ్నీలు ఇన్ఫెక్షన్ రావడంతో గుం టూరు నగరంలోని బ్లోసమ్స్ మదర్ చైల్డ్ హాస్పిటల్‌లో చేర్పించారు. బాబు తల్లి దండ్రులు కూలిపని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నేపథ్యంలో వైద్య ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బంది పడుతుంటే, బ్లోసమ్ మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్ సిబ్బంది విజయ హెల్త్ కేర్ ట్రస్ట్‌కి సమాచారం అందించారు. సమాచారం అందు కున్న ట్రస్ట్ ఫౌండర్ స్వాతి గౌడ్ ఆరుమళ్ళ హర్ష ఆరోగ్య పరిస్థితిని పీడియాట్రిక్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ సుధీర్ కుమా ర్‌ను అడిగి తెలుసు కున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం దాతల సహాయంతో రూ.20 వేలు చెక్కును హాస్పటల్ వారికి అందజేశారు. వైద్య ఖర్చుల నిమిత్తం సాయం చేసిన ప్రతిఒక్క దాతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఉపాధ్యాయురాలు జయలక్ష్మీ మృతి

విశాలాంధ్ర-దాచేపల్లి : మండలంలోని కేసానపల్లి గీతా గురుకులం ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యా యు రాలు దాసరి జయ లక్ష్మి(42) మంగళవారం రాత్రి మృతిచెందారు. 20 సంవత్సరా లుగా ఆమె ఉపాధ్యాయ రంగంలో ఉన్నారు. ఈమె భర్త దాసరి కొండలు దాచేపల్లి బీసీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా చేస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, ఎస్టీయూ, యూటీఎఫ్ సంఘాల నాయకులు నారా యణ పురంలో ఇంటి వద్ద ఉన్న ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. అనంతరం ఆమె అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యల సాధనకు ఐక్యంగా పోరాడాలని సీపీఐ ఇన్‌చార్జి ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు చెప్పారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏఐటీయూసీ అనుబంధ ఏపీ మున్సి పల్ వర్కర్స్ యూనియన్, చిలకలూరి పేట శాఖ సమావేశం బుధవారం నిర్వహిం చారు. బాబురావు మాట్లాడుతూ కార్మికులకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ గ్రాట్యుటీ సగం జీతం పెన్షన్‌గా ఇవ్వాలని, విధి నిర్వహణలో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని వాహనాలతో చెత్తను తరలించాలంటే కష్టంగా ఉందని, మహిళా పారిశుధ్య కార్మికులకు ఎటువంటి సౌకర్యాలు కల్పించటం లేదన్నారు. దీర్ఘకాలంగా నెలకొన్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. సబ్బులు నూనె డబ్బాలు, చెప్పులు బ్లౌజులు అందించాలని, పర్మినెంట్ వర్కర్లకు ఆదివారం సెల వుగా ప్రకటించాలనిడిమాండ్ చేశారు. సమావేశానికి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు చెంచ య్య అధ్యక్షత వహించారు.ఏపీ మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకు పల్లి నిర్మల, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ సుభాని, కార్మిక సంఘం నాయకులు అక్కుల య్య, జయరావు పాల్గొన్నారు.

నేటి నుంచి వైద్య నిపుణుల జాతీయ సదస్సు

విశాలాంధ్ర-మంగళగిరి : ఈ నెల 21 నుంచి 24 వరకు మంగళ గిరి సీకే కన్వెన్షన్ సెంటర్‌లో కట్టుడు పళ్ళ ప్రత్యేక వైద్య నిపుణుల 52వ జాతీయ స్థాయి సదస్సు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రోస్థోడాంటిక్ సొసైటీ ఆధ్వర్యంలో జరుగుతుందని కాన్ఫరెన్స్ చైర్మన్ డాక్టర్ టి.కృష్ణమోహన్ తెలిపారు. ఈ మేరకు మంగళగిరి ప్రెస్‌క్లబ్‌లో బుధ వారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సదస్సు దేశంలోని ప్రోస్థోడాంటిక్ రంగానికి ఒక గొప్ప మైలు రాయిగా నిలుస్తుం దని తెలిపారు. సదస్సులో 2వేల మందికి పైగా ప్రోస్థోడాంటిక్ పాల్గొం టారని తెలిపారు. దేశ విదేశాల నుంచి వైద్య నిపుణులు, పరిశోధకులు పాల్గొని వారి అనుభవాలను పంచు కొంటారన్నారు. ఇండియన్ ప్రోస్థోడాంటిక్ సొసైటీ జాతీయ కార్యదర్శి డాక్టర్ జంగల హరి మాట్లాడుతూ కట్టుడు పళ్ళ చికిత్స రంగంలో తాజా ఆవిష్కరణలు, ఆధునిక పరికరాలు, చికిత్స విధానాలపై చర్చ జరుగుతుందని తెలిపారు. కట్టుడు పళ్ళ వైద్యం అనేది వ్యక్తుల జీవితానికి గౌరవం, నూతన ఉత్తేజం ఇస్తుందని తెలిపారు. ఇండియన్ ప్రోస్థోడాంటిక్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ కార్య దర్శి డాక్టర్ భవన్‌చంద్ మాట్లాడుతూ ప్రజలలో కట్టుడు పళ్ళ వైద్యంపై అవగాహన పెంపొందించడం, వైద్య రంగంలో తాజా పరిజ్ఞానం అందు బాటులోకి తీసుకురావడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ సదస్సుకు మాజీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మహేంద్రనాథ్ రెడ్డి, జాతీయ అధ్య క్షులు డాక్టర్ మహేష్ లహోరి, ఇతర ప్రముఖ సీనియర్లు వస్తారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ పి.శేషా రెడ్డి, డాక్టర్ వై.రవిశంకర్, డాక్టర్ జాకీర్ హుస్సేన్ షేక్, డాక్టర్ సిహెచ్ వీఎస్ సాయికుమార్, డాక్టర్ చిరామాన సందీప్, డాక్టర్ సిహెచ్ చక్రవర్తి పాల్గొన్నారు.

డిసెంబర్ 16న విజ్ఞాన్స్‌లో ఇంటర్నేషనల్ వర్క్‌షాప్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్స్ యూనివర్సిటీలో డిసెంబర్ 16 నుంచి 23 వరకు ఇంటర్నేషనల్ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నట్లు వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వర్క్‌షాప్‌కు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ వర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ మేథమెటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఈసీఈల సంయుక్త ఆధ్వర్యంలో 'ఇన్నోవేషన్స్ ఇన్ మెషిన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటాసైన్స్ అండ్ మోడెలింగ్ (ఐఎం ఎల్ఏఐడీఎస్ఎం-24)' అనే అంశంపై హైబ్రిడ్ మోడ్‌లో ఇంటర్నేషనల్ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నా మన్నారు. కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా యూకే లోని యూనివర్సిటీ ఆఫ్ నాటింగ్ హామ్ డాక్టర్ వాసిర్ రహమాన్, యూఎస్ఏలోని యూనివర్సిటీ ఆఫ్ సౌత్‌ఫ్లోరిడా ప్రొఫెసర్ భువనేష్ యున్వేల్కర్, కొరియాలోని క్యుంగ్ పోక్ నేషనల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ రామ్మోహన్ మలిపెద్ది, లెబనాన్ లోని లెబనీస్ అమెరికన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ జుల్కర్ నేన్ సబీర్, ఐఐటీ ఖరగ్‌పూర్ డాక్టర్ దేబ్రీ గుహ ఆధ్య, ఎన్ఐటీ సిల్చార్ డాక్టర్ రాజేష్ సాహ, ఐఐటీ ఢిల్లీ ప్రొఫెసర్ నీలాద్రి ఛటర్జీ విచ్చేస్తు న్నారని వెల్లడిం చారు. బ్రోచర్ ఆవిష్కరణలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

వయనాడ్ వరద బాధితుల సహాయార్థం విరాళం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కేరళ రాష్ట్రం లోని వయనాడ్ వరద బాధితుల సహాయార్థం తెలుగు రాష్ట్రాలకు చెందిన అవర్ స్టేట్ అవర్ లీడర్ గ్రూప్ ఆధ్వర్యంలో సేకరించిన రూ.75 వేల విరాళాన్ని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు డీడీ రూపంలో అందజేసినట్లు గ్రూప్ అధ్యక్షులు జి.శాంతమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. వయనాడ్ వరద బాధితులకు తెలుగు ప్రజలు తమ వంతు సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారని కేరళ ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేసినట్లు శాంతమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా నుంచి జయప్రకాష్ బాబు, పృథ్వీరాజ్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర-ఈపూరు : మండల కేంద్రమైన ఈపూరు గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపులో భాగంగా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహు మతులు, మెమొంటోస్(షీల్డ్), సర్టిఫికెట్స్‌ను బుధవారం అందజేశారు. ఈపూరు గ్రంథాలయా ధికారి జి.శ్రీనివాస రావు డిజిటల్ గ్రంథాలపై విద్యార్థులకు అవగా హన, సామూహిక స్వీయ పఠనం నిర్వహించారు. అనం తరం పోటీలలో గెలుపొం దిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ఈపూరు సర్పంచ్ చెంచయ్య, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. సైదులు, బాలయ్య, మురళికృష్ణ, కోటేశ్వరరావు, ఉపాధ్యాయురాలు సత్యవాణి, గ్రంథ పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-తాడికొండ : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు బుధవారం ముగిశాయి. గత వారం రోజులుగా శాఖ, బాలికల గ్రంథాలయాల్లో వారోత్స వాలు జరిగాయి. మంచి మిత్రుని కంటే మంచి పుస్తకం ప్రతిఒక్కరికి అవసరమని ఈ విషయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని తాడికొండ పంచాయతీ కార్యదర్శి జి.హరిబాబు కోరారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో శాఖా గ్రంథాల అధికారి గింజుపల్లి శ్రీనివాసరావు, బాలికల గ్రంథాలయ అధికారి అవిరేణి మల్లేశ్వరి, రైతు సంఘ నాయకులు చింతల భాస్కరరావు, త్రిపురనేని మల్లేశ్వర రావు, ఉమా శంకర్ రెడ్డి, కె.పూర్ణయ్య పాల్గొన్నారు.

కాకుమానులో: స్థానిక శాఖ గ్రంథాలయంలో గత వారం రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్న 57వ గ్రంథాలయ వారోత్సవాలు బుధవారంతో ముగిశాయి. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను గ్రంథాలయ అధికారి మోహన్‌రావు ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

డిసెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర-మాచర్ల : స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో డిసెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్ జరుగనున్నట్టు మండల న్యాయ సేవా కమిటీ అధ్యక్షులు, అదనపు జూని యర్ సివిల్ జడ్జి ఎస్. శ్రీనివాస కళ్యాణ్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ వేదిక ద్వారా రాజీ పడదగిన సివిల్, క్రిమినల్, భరణం, బ్యాంక్, ప్రీ లిటిగేషన్ వంటి కేసులను సులువుగా రాజీ చేసుకో వచ్చున న్నారు. రాజీకి ముందు కొచ్చిన కక్షిదారులు, ముందుగానే సమీప పోలీస్ స్టేషన్‌లలో లేక మండల న్యాయసేవ కమిటీ సభ్యులకు కేసుల వివరాలను తెలియజేయాల్సి ఉందన్నారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శానిటేషన్ పనులు పరిశీలన

విశాలాంధ్ర- తెనాలి : తెనాలి పట్టణంలో బుధ వారం 14వ వార్డులో మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతిరావు శానిటేషన్ పనులను పరిశీలించారు. శానిటేషన్ వర్కర్లకు తగిన సూచనలు సలహాలిచ్చారు. నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తపడాలన్నారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ హెలెన్ నిర్మల, అసిస్టెంట్ ఇంజినీర్ సూరిబాబు, సచివాలయం సిబ్బంది, శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు.

అమ్మవారి హుండీ ఆదాయం రూ.23,87,102

విశాలాంధ్ర-దుర్గి : పల్నాడు జిల్లా, దుర్గి మండల పరిధిలోని అడిగొప్పల గ్రామంలో వెంచేసియున్న శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి హుండీ కానుకలను దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన లెక్కించగా రూ.23,87,102లు ఆదాయము వచ్చినట్టు ఆలయ కార్యనిర్వాహాధికారి, అసిస్టెంట్ కమి షనర్ పి.సైదమ్మ బాయి తెలిపారు. 63 రోజుల పాటు భక్తులు అమ్మవారిని దర్శించుకుని కానుకలు, మొక్కు బడులు హుండీల్లో సమర్పించుకున్నారు. బుధవారం ఆలయ ముఖ మండపంలో పర్యవేక్షణాధికారిగా పేట సన్ని గండ్ల గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వాహణాధికారి సిహెచ్ శివ నాగిరెడ్డి పర్యవేక్షణలో హుండీల లెక్కింపు చేపట్టారు.

బహిరంగ మల విసర్జనపై అవగాహన

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు పట్టణాన్ని బహిరంగ మల మూత్ర విసర్జన రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పొదుపు మహిళాలు, వార్డు సభ్యులు ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు మంగళవారం కార్యాలయంలో మీడియాకు తెలిపారు. బహిరంగ మలమూత్ర విసర్జన చేస్తే రూ.500లు జరిమానా, పది రోజులు జైలు శిక్షకు గురవుతారని హెచ్చరించారు.

పనులు పరిశీలించాకే... బిల్లుల చెల్లింపు

- నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టే అభివృద్ధి పనులు నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పనులను నేరుగా పరిశీలించిన తర్వాతనే బిల్లుల చెల్లింపుకు ప్రాసెస్ చేస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టంచేశారు. స్థానిక నల్లకుంట, రామిరెడ్డినగర్, రవీంద్ర నగర్, శ్యామల నగర్, పట్టాభిపురం, రత్నగిరి నగర్, జన్మభూమి నగర్ తదితర ప్రాంతాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ రోడ్లు, డ్రైన్లను ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులతో కలిసి బుధవారం కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులు జరిగే సమయంలో ఎమినిటి కార్యదర్శులు అక్కడే ఉండి పనులను పరిశీలించాలన్నారు. పనులను ప్రత్యక్ష పరిశీలన చేసిన బిల్లుల చెల్లింపుకు ప్రాసెస్ చేస్తామని తెలిపారు. చేపట్టిన పనులు నిర్దేశిత గడువుకు ముందే డ్యామేజి జరిగితే సంబంధిత కాంట్రాక్టర్, పర్యవేక్షణ చేసిన ఇంజినీరింగ్ అధికారులు భాధ్యత వహించాలని స్పష్టం చేశారు. నూతనంగా ఏర్పాటు చేసే రోడ్లకు తప్పనిసరిగా డ్రైన్ నిర్మాణం కూడా చేపట్టాలని, డ్రైన్ టు డ్రైన్ ఉండేలా ప్రతిపాదనలు ఉండాలన్నారు. కల్వర్ట్‌లపై మ్యాన్ హోల్స్ ఉండాలన్నారు. నల్లకుంట 8వ లైన్, శ్యామల నగర్ జీరో లైన్లలో నూతన కల్వర్ట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఏఈలను ఆదేశించారు. పర్యటనలో ఈఈ కోటేశ్వరరావు, డీఈఈలు మధు సూదన్, రమేష్ బాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మత్తులు

విశాలాంధ్ర-తాడేపల్లి: మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో తాడేపల్లి మండలం ఇప్పటంకు వెళ్లే రహదారిలో గుంతల పూడ్చివేసే పనులు వేగంగా జరుగుతున్నాయి. పెద్ద ఎత్తున రహదారి మరమ్మత్తు పనుల నిర్వహణ, సంక్రాంతి నాటికి గుంతలు లేని రహదారులే లక్ష్యంగా పనుల నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. మంత్రి నారా లోకేష్ కి స్థానిక ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

ఇంటి స్థలం కోసం సీపీఐ పోరాటం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పేద ప్రజల ఇళ్ల స్థలాల కోసం భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ అహర్నిశలు పోరాటం చేస్తుందని సీపీఐ చిలకలూరిపేట ఏరియా ఇంచార్జ్ కార్యదర్శి తాళ్లూరు బాబు రావు తెలిపారు. 21 వార్డులో ప్రజల నుంచి అర్జీలను సేకరించిన ఆయన మాట్లాడుతూ సీపీఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పేద ప్రజల ఇళ్ల స్థలాల కోసం స్థానిక సచివాలయంలో అందజేయడం జరుగుతుందని, కార్య క్రమంలో భాగంగానే గత ప్రభుత్వం ఇచ్చినటువంటి ఇంటి స్థలం జీవించ దానికి ఏమాత్రం సౌకర్య వంతంగా ఉండదని గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల చొప్పున మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుల ఉపాధి హామీ పీడీ విచారణ

విశాలాంధ్ర-శావల్యాపురం: గతేడాది శావల్యాపురం మండలం మతుకుమల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులకు వెళ్లిన కూలీలకు వేతనాలు రాలేదని, తమను ఒక చోట పని చేయించి తప్పుడు మస్టర్లు వేసుకున్నారని గ్రామానికి చెందిన భీమని వెంకట్రావు, గన్నవరపు రామలక్ష్మి, వీరగంధం పిచ్చమ్మ, అంజయ్య తదితరులు ఫిర్యాదుల దినోత్సవంలో జిల్లా కలెక్టరు అరుణ్ బాబుకు ఫిర్యాదు చేశారు. బుధవారం మధ్యాహ్నం వరకు డీపీవో విజయ భాస్కర రెడ్డి కోసం వేచి చూసి, ఆయన కార్యక్రమాలు వలన రాకపోవడంతో, జిల్లా డ్వామా పీడీ సిద్దా లింగ మూర్తి, ఈవోపీఆర్డీ సుగుణ కుమారి, ఎంపీడీవో పేరమీన సీతారామయ్యలు గ్రామంలో బహిరంగ విచారణ చేపట్టారు. ముందుగా గ్రామ సచివాల యంలో పనికి సంబంధించిన పత్రా లను పరిశీలించారు. అనంతరం స్థానిక జడ్పీ పాఠశాల వద్ద కూలీలతో ప్రత్యేక ంగా మాట్లాడారు. కూలీలు మాట్లా డుతూ తాము 8 వారాలు మంచినీటి పథకానికి సంబం ధించిన నీటిని శుద్ధి చేసే విభాగాల్లో పని చేయించారని, వాటికి సంబం ధించి ఇంతవరకు కూలీ డబ్బులు రాలేదని పీడీ ముందు వాపోయారు. ఇప్పుడు కూలీలు డబ్బులు ఇవ్వలేదని అడుగుతుంటే తాము పనికి రాలేదని సర్పంచి కుటు ంబ సభ్యులు చెప్పడం విడ్డూరంగా ఉందని తెలిపారు. కూలీలు చెప్పిన వివరాలను నమోదు చేసి జిల్లా కలెక్టరుకు అందచేయడం జరుగుతు ందని పీడీ పేర్కొన్నారు. ఆయనతో పాటు ఏపీవో కె.రామారావు, పంచా యతీ కార్యదర్శి శ్రీనివాసరావు, చింతా గంగయ్య, క్షేత్రసహా యకుడు అలూరి చంద్రబాబు, చింతా రామాంజినేయులు ఉన్నారు.

గుంటూరులో 22 నుంచి ఐఎంఎ 66వ రాష్ట్ర సదస్సు

- ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ సేవకుమార్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు వైద్య కళాశాలలోని జింఖానా ఆడిటోరియంలో ఈ నెల 22, 23, 24 తేదీలలో మూడు రోజులు పాటు ఐఎంఏ 66వ రాష్ట్ర సదస్సును ఐఎంఏ గుంటూరు బ్రాంచ్ నిర్వహిస్తున్నట్టు ఆ సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ టి. సేవ కుమార్ తెలిపారు. బుధవారం గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయం రోడ్డులో ఉన్న ఐఎంఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 16 సంవత్సరాల తర్వాత మళ్లీ గుంటూరులో ఐఎంఏ రాష్ట్ర సదస్సును నిర్వహించటం చాలా సంతోషంగా ఉందన్నారు. 2008 లో డాక్టర్ ఎన్.కిషోర్ సారథ్యంలో సదస్సును నిర్వహించారన్నారు. ఈ సదస్సుకు రాష్ట్రం నలుమూలల నుంచి 1500 మందికి పైగా వైద్యులు హాజరవు తారని, ఈ రాష్ట్ర సదస్సులో అతిథులుగా కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ల మంత్రి డాక్టర్ పెమ్మ సాని చంద్రశేఖర్, ఐఎంఏ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆర్వి అశోకన్, కార్యదర్శి డాక్టర్అనిల్ కుమార్ జె. నాయక్ తదితరులు పాల్గొంటారన్నారు. మొదటిరోజు కాన్ఫరెన్స్‌లో అల్ట్రా సౌండ్ స్కానింగ్, ఈసీజీ, బీఎల్ఎస్ (సీపీఆర్)ఎకో కార్డియోగ్రఫీ తదితర అంశాలపై వర్క్ షాప్ జరుగు తుందని తెలిపారు. రెండవ రోజు, మూడవ రోజు వివిధ విభాగాలకు చెందిన 70 మంది ప్రసిద్ధ వివిధ విభాగాల వైద్య నిపుణులు వివిధ ఆధునిక వైద్య విధానాలు, వ్యాధి నిర్ధారణ, చికిత్స పద్ధతులపై ప్రసంగిస్తారన్నారు. ఐఎంఏ గుంటూరు బ్రాంచ్ అధ్యక్షులు డాక్టర్ వై.సుబ్బారాయుడు, డాక్టర్ రాధికా రాణి, పాల్గొన్నారు.

నేడు సీపీఐ కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర-అమరావతి: అమరావతి మండల సీపీఐ కౌన్సిల్ సమావేశం గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు అమరావతిలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు మండల సీపీఐ కార్యదర్శి కారంపూడి చెన్నకేశవరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో పెద్దకూరపాడు నియోజక వర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు, సీపీఐ నాయకులు శరణం విజయ్, బైరా పట్నం రామకృష్ణ పాల్గొని ప్రసంగించే సమావేశానికి సభ్యులు సకాలంలో హాజరు కావాలని చెన్నకేశవరావు కోరారు.

ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్‌గా బండ్లమూడి

విశాలాంధ్ర-పొన్నూరు: పొన్నూరు మండలం మన్నవ గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు బాబూరావుకు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్‌గా టీడీపీ అధిష్ఠానం మంగళవారం నియమించినట్లు ఉత్తర్వులు జారీ చేసింది. బండ్లమూడి బాబూరావు మీడియాతో మాట్లాడుతూ డైరెక్టర్‌గా తన పేరును ప్రతిపాదించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ శ్రేణులు బాబూరావును అభినందించారు.

మాల సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్‌గా విజయకుమార్ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-తాడేపల్లి : మాల సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్‌గా డాక్టర్ పెద్దపూడి విజయకుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. తాడేపల్లి బైపాస్ రోడ్డులోని ఆయన కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. భారీగా అభిమానులు, జనసేన, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 5 ఏళ్ళ వైసీపీ పాలనలో సంక్షే మం కుంటుపడిందని అన్నారు. నైపుణ్య శిక్షణ నిధులు పక్కదారి పట్టాయ న్నారు. తనకు అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబు కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి ధన్య వాదాలు తెలియజేశారు. మాలల అభ్యున్నతికి శాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు. దృఢనిశ్చయంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. కార్పొరేషన్‌కి కొత్త జవసత్వాలు తీసుకొచ్చే విధంగా కృషి చేస్తామన్నారు.

IN THE COURT OF THE 10th ADDL. DISTRICT JUDGE COURT AT GURAZALA

E.P. No. 1 / 2017 in DISPUTE No.60 / 2014

Between:

M/s.Margadarsi Chit Fund(P) Ltd., Narasaraopet. Rep. by its Foreman/ Branch Manager. ...Decree Holder

and

Mr. B. Rama Rao and others ...JDR's

పైనుదహరించిన కేసులోని 1వ JDR తాలూకా ఈ క్రింది షెడ్యూలు ఆస్తులను పైకోర్టువారు ది.06-12-2024 ఉ॥గం॥10-30ని॥లకు పైకోర్టులో బహిరంగవేలం జరుగును. కావాల్సినవారు సదరు కోర్టు వారి షరతులకు లోబడి వేలం పాట పాడుకొన వచ్చును.

Schedule: Property situated in Guntur Dt., Narasaraopet Reg. Dt., Gurazala Sub. Reg. Dt., Gurazala(Md),Pulipadu Grama Panchayathi, Pulipadu Grama Survey No's.242 and 243 in an extent of 1.20 Acres Dry Land bounded by:

West: K.hanumaiah,
South:B.Hanumaiah,
North: Kunta,
East: B.Sivannarayana.
DHR Value :Rs.2,00,000/-.
Amin Value :Rs.4,80,000/-

Schedule: Property situated in Guntur Dt., Narasaraopet Reg. Dt., Gurazala Sub. Reg. Dt., Gurazala(Md),Pulipadu Grama Panchayathi, Pulipadu Grama Survey S.No.229/a, in an extent of 1.16 Acres Dry Land bounded by:

East:K.Ramakrishna,
South:J.Janakiramaiah,
West:B.Sivannarayana,
North: B.Appamma.
DHR Value :RS.25,000/-,
Amin Value :RS.4,50,000/-

(శ్రీకోర్టువారి ఉత్తర్వులచే)

వేలం తేదీ. 06-12-2024.

M. SRINIVASA REDDY, J. CHENNA KESAVA RAO,
Advocate for DHR

నొప్పి లేకుండా 'పైల్స్'కు ఆధునిక చికిత్సలు

- 'ఉచిత పైల్స్ క్యాంప్'లో డాక్టర్ ఉమా శంకర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో పైల్స్ (మొలలు)కు తక్కువ నొప్పితో, సులభమైన, నొప్పి లేకుండా ఉండే ఆధునిక వైద్య చికిత్సలు అందుబాటులో ఉన్నాయని మొలలకు వైద్య చికిత్సలు అందుబాటులో ఉన్నాయని లలిత హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్, సీనియర్ సర్జన్ డాక్టర్ ఉమా శంకర్ పేర్కొన్నారు. ప్రపంచ పైల్స్ (మొలలు) దినోత్సవం సందర్భంగా బుధవారం లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఉచిత పైల్స్ క్యాంపును డాక్టర్ ఉమా శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మొలల సమస్యలతో బాధపడుతున్న సుమారు 100 మంది పేషంట్లు ఈ ఉచిత పైల్స్ క్యాంపుకు వచ్చి చూయించుకోగా అందులో 23 మందికి ఆపరేషన్ అవసరపడింది. డాక్టర్ ఉమా శంకర్ మాట్లాడుతూ వ్యాధులు అనేక విధాలుగా నొప్పిని కలిగించినప్పటికీ వాటి చికిత్సలు సుల భంగా తక్కువ నొప్పితో లలితా హాస్పిటల్స్‌లో గత కొన్ని సంవత్సరాలుగా మినిమల్ యాక్సెస్ (ల్యాప్రోస్కోపీ), లేజర్ సహాయంతో ఆపరేషన్ చేస్తున్నట్లు తెలిపారు. ఎండోస్కోపిక్ థైరాయి డిక్టమీ, ల్యాప్రోస్కోపీ ద్వారా పలు అరుదైన ఆపరేషన్లు కూడా తమ హాస్పిటల్స్‌లో చేస్తున్నట్లు పేర్కొన్నారు. పైల్స్ వ్యాధి అంటేనే చాలా మంది భయం, సిగ్గు కారణంగా తీవ్రత ఎక్కువయ్యేంత వరకు చూపించుకోరని, అలాంటి వారికి ఫిషర్, ఫిస్టులా, పైలో నైడల్ సైనస్ తదితర సమస్య లకు కూడా లేజర్ ఉపయో గించి తక్కువ ఖర్చుతో సులభంగా నొప్పి లేకుండా చికి త్సలు చేస్తున్నట్లు చెప్పారు. కిడ్నీలో రాళ్లు ఉన్న వారికి స్త్రీల గర్భాశయంలో ఏర్పడే పెద్ద గడ్డలను సైతం నీడిల్ హోల్ సర్జరీ ద్వారా కరిగించవచ్చన్నారు. వివిధ రక్తనాళాలలో ఏర్పడే రక్తపు గడ్డల వలన రక్త సరఫరా తగ్గిన వారికి పిన్‌హోల్ సర్జరీలు ద్వారా చికిత్సలు ఆధునిక పద్ధతిలో లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో చేస్తున్నట్లు డాక్టర్ ఉమా శంకర్ వెల్లడించారు.

CHANGE OF SURNAME

I, VAMKAYALAPATI VIJAYA SATYA KUMARI (Old Name), W/o. **Vankayalapati Vara Prasada Rao**, Resident of Door No.3-10-23, Flat No.204, Sriganapathi Residency, Pattabhipuram, Guntur - 522006, Guntur District, Andhra Pradesh. I have changed my surname as **VANKAYALAPATI VIJAYA SATYA KUMARI** (New Name) W/o. **Vankayalapati Vara Prasada Rao**. Hereafter my surname is known as **VANKAYALAPATI VIJAYA SATYA KUMARI** (New Name) W/o. **Vankayalapati Vara Prasada Rao.**

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు సిటీ, శ్రీనగర్ 7/7వ లైను, డోరు నెం. 33-20-870లు కాపురస్తులు **కాలువ కోటేశ్వరరావు గారి కుమారుడు సాయి వంశి కృష్ణ (సెల్: 7095666052)** అను నేను నా పేరిట గల **పాస్‌పోర్ట్ నెం. U6297757** ఒరిజినల్‌ను **ది.04-11-2024**న నా ఇంటి వద్ద నుండి లాడ్జిసెంటర్‌కు జిరాక్సు నిమిత్తం టూవీలర్ పై వస్తుండగా మార్గమధ్యలో పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

CHANGE OF SURNAME

I, **VAMKAYALAPATI VARA PRASADA RAO** (Old Name), S/o. **Vankayalapati Narayana**, Resident of Door No.3-10-23, Flat No.204, Sriganapathi Residency, Pattabhipuram, Guntur - 522006, Guntur District, Andhra Pradesh. I have changed my surname as **VANKAYALAPATI VARA PRASADA RAO** (New Name) S/o. **Vankayalapati Narayana.** Hereafter my surname is known as **VANKAYALAPATI VARA PRASADA RAO** (New Name) S/o. **Vankayalapati Narayana.**

బాలిక పై అసభ్య ప్రవర్తన

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి రూరల్ మండలం పెదవడ్లపూడికి చెందిన నాంచారయ్య, తాడేపల్లి పట్టణంలోని డోలాస్ నగర్‌కు చెందిన ఓ బాలికపై అసభ్యంగా ప్రవర్తించాడు. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. తల్లిదండ్రులు రాగానే బాలిక జరిగిన విషయాన్ని చెప్పింది. నాంచారిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బత్తుల కళ్యాణ రాజు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు రాణి అహల్యాభాయ్ హోల్కర్ చేసిన కృషి ప్రశంసనీయం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : హిందూ ఫార్మశీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ శాఖ, రాష్ట్ర సేవికా సమితి సంయుక్తంగా రాణి అహల్యాభాయ్ హోల్కర్ త్రిశతాబ్ది జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన టీజేపీఎస్ కళాశాల మాజీ ప్రిన్సిపల్ టి.రాధాభాయి మాట్లాడుతూ రాణి అహల్యాభాయి హోల్కర్ జీవితం, వ్యక్తిత్వం, కుశల పరిపాలన, నిర్వహించిన ధార్మిక కార్యక్రమాలు, నిర్మించిన దేవాలయాలు, ధర్మశా లలు, సాధించిన మహిళా సాధికారత, సామాజిక సామ రస్యం, పర్యావరణ పరిరక్షణకై ఆమె చేసిన కృషి ప్రశంసనీ యమని కొనియాడారు. గౌరవ అతిథి బోటనీ మాజీ విభాగాధిపతి సోమేశ్వరి రాణి అహల్యాభాయి హోల్కర్ పొగడ్తలకు లొంగని ఆమె వ్యక్తిత్వాన్ని తెలియ జేశారు. విద్యార్థులు ఆమె జీవిత చరిత్రను తెలుసుకుని స్ఫూర్తి పొంది తాము ఎంచుకున్న రంగంలో విజయం సాధించాలన్నారు. తదుపరి కళాశాల యాజమాన్యం వారు అతిథులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ఫార్మాడి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ, బహుమతి ప్రదాన కార్యక్రమం ప్రత్తిపాడు శాఖ గ్రంథాలయంలో బుధవారం జరిగింది. విశ్రాంత గ్రంథాల అధికారి మాట్లాడుతూ పుస్తక పఠనంతో మేధస్సు వికసిస్తుందని, అందువలన ప్రతి ఒక్కరూ పుస్తకానికి ప్రాధాన్యతనిచ్చి గ్రంథాలయాలను ఉపయోగించుకొని భవిష్యత్తులో మంచి స్థానం పొందాలని ఆయన కోరారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రామిశెట్టి అదేశ్వర రావు, వార్డు మెంబర్లు కాకాని సురేష్, డబ్బురి వెంకటేశ్వర్లు, చిన్నం శ్రీకాంత్ బహుమతులు అందజేశారు.

పెదనందిపాడులో: స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలు బుధవారంతో ముగిశాయి. గారపాటి రమేష్, సుభాని పాల్గొన్నారు.

దుగ్గిరాలలో: మండల కేంద్రమైన దుగ్గిరాల గ్రంథాలయంలో 57వ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో బి.లలితానంద ప్రసాద్ సభాధ్యక్షులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజిని, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ పట్టణానికి చెందిన షేక్ కాశిం షా సాయి డిగ్రీ కాలేజీలో డిగ్రీ మొదటి సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థికి చదువులకు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో పట్టణంలోని టీడీపీ నాయకుల సహకారంతో బుధవారం వినుకొండ పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద విద్యార్థికి గంగినేని ఫౌండేషన్ అధినేత గంగినేని రాఘవ మాస్టారు ద్వారా మాజీ శాసన సభ్యులు మక్కెన మల్లికార్జున చేతుల మీదుగా ఈ ఆర్థిక సాయాన్ని విద్యార్థినికి అందజేశారు. మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ గంగినేని ఫౌండేషన్ ద్వారా నిరుపేద విద్యార్థినికి రూ.10వేలు ఆర్థిక సాయాన్ని గంగినేని ఫౌండేషన్ ద్వారా అందించారు. ఈ విద్యార్థికి మూడు సంవత్సరాలు స్కాలర్షిప్గా అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎంవి ఆంజనేయులు, టీడీపీ నాయకులు అజీజ, పాల్గొన్నారు.

ఎక్కువ మంది పనికి వచ్చేలా చూడాలి : ఎంపీడీవో

విశాలాంధ్ర-దుర్గి: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టనున్న పనులకు ఎక్కువ మంది కూలీలను తీసుకెళ్ళి పని చేయించే బాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్ల పై ఉందని ఎంపీడీఓ శివప్రసాద్ అన్నారు. స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో బుధవారం ఏపీఓ చినవెంకటేశ్వర్లు అధ్యక్షతన ఫీల్డ్ అసిస్టెంట్లుకు పనులపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. పని చేసిన కూలీలకు వారివారి బ్యాంకు ఖాతాలో డబ్బులు పడతాయని చెప్పాలని అన్నారు. ప్రతిరోజు పని ప్రదేశానికి వచ్చి తనిఖీ చేస్తానని అన్నారు. ప్రతి గ్రామంలో 100 రోజులు పని దినాలు దగ్గరలో ఉన్న కుటుంబాల వద్దకు వెళ్ళి వారికి అవగాహన కల్పించి వారిని పనికి తీసుకెళ్ళి వంద రోజులు పని దినాలు పూర్తి చేయాలని కోరారు. ఆ కుటుంబాలోని నిరుద్యోగులు ఉంటే వారికి ప్రభుత్వం 90 రోజుల పాటు స్కిల్ నైపుణ్యత పై శిక్షణ సమయంలో భోజన, వసతి సౌకర్యాలు, రోజుకీ రూ.300 చొప్పున వేతనం, సర్టిఫికెట్, ఉద్యోగం కల్పించబడుతుందన్నారు. డిసెంబర్ నెలలో కోటప్పకొండలో శిక్షణ కార్యక్రమం మొదలవుతుందన్నారు. ఈ శిక్షణ ద్వారా రాష్ట్రంలో 20 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు అందజేస్తాం

విశాలాంధ్ర - వినుకొండ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న టిడ్కో ఇండ్ల నిర్మాణం పట్టణ పేదవాడి సొంతింటి కల సాకారానికి సంకల్పించి శీఘ్రగతిన లబ్ధిదారులకు అందజేయాలన్న చీఫ్ విప్ వినుకొండ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు ఆదేశానుసారం వినుకొండ మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ ప్రధానమంత్రి ఆవాస్ యోజన -ఎన్టీఆర్ నగర్-ఆంధ్రప్రదేశ్ టిడ్కో ఇళ్ల పురోగతిని పరిశీలించారు. అనంతరం ప్రధానమంత్రి ఆవాస్ యోజన యొక్క అఫర్డ బుల్ హౌసింగ్ పార్టనర్షిప్ ఏహెచ్పీ విభాగం పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యాల ద్వారా సరసమైన గృహాల నిర్మాణాల పై దృష్టి పెడుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఏపీ టౌన్షిప్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీటీఐడీసీఓ)-ఏహెచ్పీ పథకంను అమలు చేయడానికి బాధ్యత వహిస్తుందని తెలిపారు. టిడ్కో ఇళ్ల నిర్మాణ పురోగతి, పని నాణ్యత, పీఎం ఏవై మార్గదర్శకాలకు లోబడి జరుగుతున్న పనితీరుని కమిషనర్ సుభాష్ చంద్రబోస్ బేరీజు వేశారు. వినుకొండ పట్టణం టిడ్కో హౌస్లో రెండు కేటగిరిలున్నవి. 300 స్క్వేర్ ఫీట్స్ విభాగంలో 864 హౌసెస్, 430 స్క్వేర్ ఫీట్స్ విభాగం లో 576 హౌసెస్ మొత్తంగా 1440 టిడ్కో ఇళ్ల ద్వారా ఆర్థికంగా వెనుకబడ్డ వారికి లబ్ది చేకూరుతుందన్నారు. టిడ్కో గృహాల ప్రస్తుత నిర్మాణ స్థితిని పరిగణలోకి తీసుకున్నట్లైతే 300 స్క్వేర్ ఫీట్స్ విస్తీర్ణం గల 864 ఇళ్లకు గాను రివర్స్ ట్రెండింగ్ ద్వారా నూతన కాంట్రాక్టర్ ఐజెయం-ఇంద్రజిత్ మెహతా కన్స్ట్రక్షన్ కంపెనీ ద్వారా 720 ఇళ్ల నిర్మాణ దశలో ఉన్నవని అలాగే 430 స్క్వేర్ ఫీట్స్ విస్తీర్ణం గల 576 ఇళ్లకు కాను 60 ఇళ్ల నిర్మాణం పూర్తి దశకు చేరుకున్నవని మిగిలిన ఇళ్ల నిర్మాణం కొరకు కాంట్రాక్టర్లపై ఒత్తిడి తేనున్నట్లు కమీషనర్ తెలిపారు. అలాగే టిడ్కో ఇళ్ల రిజిస్ట్రేషన్ పరిస్థితిని గమనించినట్లయితే 300 స్క్వేర్ ఫీట్స్ ఇండ్లలో 864 కాను 220 ఇళ్లకు రిజిస్ట్రేషన్ పూర్తి చేయబడ్డవని అలాగే 430 స్క్వేర్ ఫీట్స్ ఇండ్లలో 576 గాను 30 ఇండ్లకు బ్యాంకుల ద్వారా రూ.81 లక్షల లోన్లు మంజూరు చేశారని వివరించారు. ప్రధానమంత్రి ఆవాస్యోజన-ఎన్టీఆర్ నగర్-ఆంధ్రప్రదేశ్ టిడ్కో (ఏహెచ్పీ) హౌసింగ్ ప్రాజెక్ట్ వినుకొండ పట్టణంలోని ఆర్థికంగా వెనుక బడిన కుటుంబాలకు గృహాలను అందించగలదని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

సారా తయారీదారులపై కేసు నమోదు

విశాలాంధ్ర-దుర్గి: సారా ముద్దాయిలను మాచర్ల ఎక్సైజ్ పోలీసులు బుధవారం తహశీల్దార్ ఐ.ఫణీంద్ర కుమార్ వద్ద హాజరు పర్చారు. మండలంలో ఇటీవల స్టేట్ టాస్కోర్స్ జరిపిన దాడుల్లో నెహూ నగర్ తండాకు చెందిన రమావత్ రామ్ సింగ్ నాయక్,అడిగోప్పులకు చెందిన జరపాల హనుమంతు నాయక్, కొర్ర రామారావులు వద్ద సారా పట్టుకుని వారిపై కేసు నమోదు చేశారు. దీనిలో భాగంగా బుధవారం మాచర్ల ఎక్సైజ్ సీఐ వెంకటరమణ మేడమ్ ఆదేశాల మేరకు ముద్దాయిలను దుర్గి తహశీల్దార్ వద్ద హాజరుపర్చగా బైండోవర్ చేసుకుని పంపించారు. ఇలాంటి తప్పులు మరలా చేయవద్దని మందలిస్తూ, సత్ప్రవర్తన కలిగి జీవించాలని తహశీల్దార్ అన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ కానిస్టేబుల్ యం.వెంకటేశ్వర్లు ఉన్నారు.

'ఘనంగా ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక బృందావన్ గార్డెన్స్లోని మహిళా బాలల గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు బుధవారంతో ఘనంగా ముగిశాయని ఆ గ్రంథాలయ అధికారులు బి.శకుంతల, పి.సత్యశిరీషలు తెలిపారు. ఈ ముగింపు వారోత్సవాలకు ముఖ్య అతిథిలుగా న్యాయవాది, జీవితకాల సాఫల్య పురస్కార గ్రహీత మొవ్వా మృత్యుంజయరావు, వ్యాఖ్యాత, సాహితీవేత్త ఎవికె సుజాత, సోషల్ వేల్ఫేర్ అధికారి వై.మల్లిఖార్జునరావు పాల్గొన్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు గ్రంథాలయ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవర్చుకో వాలని కోరారు. తదుపరి గత వారం రోజులు పాటు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతుల ప్రదానోత్సవం, మెమెంటోలు, ప్రశంస పత్రాలు అందజేశారు. అనంతరం గ్రంథాలయ అధికారులు ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పి.కోటేశ్వరి, పి.సుధాకర్, లక్ష్మి, ఉపాధ్యాయులు విజయ లక్ష్మి, షేక్.జిలాని భాషా, ఎం.వరప్రసాద్, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పత్తి కొనుగోలు కేంద్రానికి పత్తి పంటను తీసుకువెళ్లే రైతులు తేమశాతం 8-12 వరకు ఉండేలాగా చూసుకోవాలని, ప్రతి నాణ్యత ప్రమాణాలు ఉండేలా చూసుకుని జిల్లా వ్యవసాయ అధికారి ఐ మురళి కోరారు. మండలంలోని కోమటినేని వారి పాలెం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రైతులు పత్తి కొనుగోలు కేంద్రానికి పత్తి తీసుకొని వెళ్లే క్రమంలో అన్ని రకాల జాగ్రత్తలు పాటించా లని సూచించారు. ఈకార్యక్రమంలో ఐటిడిఎ స్పెషల ఫీసర్ వెంకటరాజు, డీఆర్ డీపీ ఉన్నతి జాబ్ కోఆర్డినేటర్ నాని నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఎస్ఎన్ ఫార్మశీ రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-తెనాలి : ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ ముంబై పిలుపు మేరకు 63వ జాతీయ ఫార్మసీ వారోత్సవాల్లో భాగంగా ఐపిఎ ఎస్ఎఫ్, ఎపిటిఐఎ -ఎపి స్టేట్ బ్రాంచ్, ఎన్ఎస్ఎస్ మొదటి విభాగం, రెండవ విభాగం, యూత్ రెడ్క్రాస్, ఇండియన్ రెడ్క్రాస్ సొసైటి, తెనాలి శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఎస్ఎన్ ఫార్మశీ కళాశాలలో బుధవారం జరిగింది. రక్తదాన శిబిరం నిర్వహించారు. తెనాలి తాహశీల్దార్, ఇండియన్ రెడ్క్రాస్ సొసైటి తెనాలి వైస్ ప్రెసిడెంట్ కె.వి.గోపాల కృష్ణ, ఛైర్పర్సన్ ఎం.భానుమతి,లు ముఖ్య అతిథులుగా పాలొని సందేశమిచ్చారు. కె.వి.గోపాలకృష్ణ మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా విద్యార్థులు మానవతా విలువలు పెంపొందించుకుంటారని, సామాజిక బాధ్యతను తెలుసుకుంటారని చెప్పారు. రక్తదానం వలన కొందరి జీవితాలలో వెలుగు నింపుతుందన్న సత్యాన్ని అందరూ తెలుసుకోవాలన్నారు. విద్యార్థులు ఆ స్ఫూర్తితో రక్తదానం చేయాలని అందుకు నేడే కాకుండా ఎల్లప్పుడూ రక్తదానం చేయడం అలవాటు చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో డా.టి.లక్ష్మీదుర్గ, జి.నంద గోపాల కృష్ణ, రెండు విభాగాల ప్రోగ్రాం ఆఫీసర్ టి.జ్యోతి బసు, కె.కళ్యాణచక్రవర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్గా తాడిబోయిన భాస్కర రావు నియామకం

విశాలాంధ్ర-తాడేపల్లి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్గా మంగళగిరి నియోజకవర్గం, తాడేపల్లి పట్టణానికి చెందిన తాడిబోయిన భాస్కరరావును నియమించారు. భాస్కరరావు మాట్లాడుతూ తనను రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్గా నియమించినందుకు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్కి టీడీపీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రాష్ట్ర స్థాయికి త్రోబాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-రొంపిచర్ల: గుంటూరు జిల్లా పెనుమాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లా అండర్-14 విభాగంలో త్రోబాల్ పోటీలలో రొంపిచర్ల విద్యార్థులు ఎంపిక అయ్యారని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు బీఎం సుభానీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ పాఠశాలలో 8వ తరగతి చదువుచున్న విద్యార్థులు ఎస్.ప్రజ్ఞ, పి.చంద్రకలు జిల్లా జట్టుకు ఎంపికయ్యారన్నారు. ఈ నెల 27, 28 తేదీలలో చిత్తూరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా జట్టు తరపున పాల్గొని ఆడతారన్నారు. రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపిక అయిన విద్యార్థులకు ఏడు కొండలు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, అభినందించారు.

ఇళ్లకు కుళాయి కలెక్షన్లు ఇవ్వాలి : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: జల్ జీవన్ మిషన్ ద్వారా జిల్లాలో మంజూరైన 94,512 కుళాయి కనెక్షన్లు గాను ఫిబ్రవరి 2025 నాటికి 46,316 ఇళ్లకు కుళాయి కనెక్షన్లు అందించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా నీరు మరియు పారిశుద్ధ్య మిషన్ (జల్ జీవన్ మిషన్) సమావే శాన్ని బుధవారం కలెక్టర్ అరుణ్ బాబు నిర్వహించారు. రానున్న ఎండాకాలంలో వర్షాభావ పరిస్థితులను ఎదుర్కునేం దుకు రూ.3.87 కోట్ల ప్రణాళికను ఆమోదించారు. ఈ మొత్తాన్ని బోరు బావుల పునరుద్ధరణ, పశువుల రక్షణ వంటి కార్యక్రమా లకు వినియోగించాలన్నారు. సమావే శంలో టాయిలెట్ ఫర్ డిగ్నిటీ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరిం చారు. జిల్లా వ్యాప్తంగా డిసెంబరు 10 మానవహక్కుల దినోత్సవం వరకూ పరిశుభ్ర శౌచాలయాల ఆవశ్యకత తెలియజేస్తూ కార్యక్ర మాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో విశిష్ట సేవలు అందిం చిన నలుగురు క్లాప్ మిత్రలకు సన్మానం చేశారు. సమావే శంలో జిల్లా ఆర్డబ్ల్యూఎస్ ఇంజినీర్ విజయకుమార్, జిల్లా భూగర్భ జల అధికారి శ్రీనివాసరావు, సీపీవో శ్రీనివాస్‌మూర్తి, జిల్లా వ్యవసాయ అధికారి మురళి, గ్రామవార్డుసచివాల యాల నోడల్ అధికారి వెంకట్ రెడ్డి, డీపీవో విజయ భాస్కర్‌రెడ్డి, డీఆర్డీఏ పీడీ బాలునాయక్, డీఎంహెచ్‌ఓ రవి పాల్గొన్నారు.

తోటమ్మతల్లి అమ్మవారి ఆదాయం రూ.1.8లక్షలు

విశాలాంధ్ర-పొన్నూరు: పొన్నూరు పట్టణంలో వేంచేసి ఉన్న తోటమ్మ తల్లి అమ్మవారి దేవస్థానంలో బుధవారం నాలుగు నెలల కాల పరిమితికి హుండీ లెక్కింపు జరిగింది. బాపట్ల దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఎస్. కుమార్ బాబు ఆధ్వర్యంలో లెక్కింపు జరగగా రూ.1.8 లక్షల ఆదాయం వచ్చినట్లు ఇన్ స్పెక్టర్ కుమార్ బాబు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ మేనేజర్ నాగమల్లేశ్వర రావు, ట్రస్ట్ బోర్డు చైర్మన్ వెంకటేశ్వరరావు, అర్చక స్వాములు పాల్గొన్నారు.

అన్నదాతల ఆనందమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

– మాచర్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి

విశాలాంధ్ర-దుర్గి : అన్నం పెట్టే అన్న దాతలు ఆనందంగా ఉండాలనే దృఢ సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుం దని మాచర్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జునరావు అన్నారు. మండల పరిధిలోని ధర్మ వరంలో వేంచేసి ఉన్న శ్రీ హరిహర బాలనాగేంద్ర స్వామి 34వ వార్షిక మహోత్సవం పురస్కరించు కుని ఏర్పాటు చేసిన తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల బండలాగు పోటీలను ప్రారంభిం చారు. యాగ ంటి మల్లికార్జునరావు మాట్లాడుతూ కులాలు, మతాలు, రాజకీయా లకు అతీతంగా ప్రశాంత వాతావరణ లో పండుగ జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇది రైతుల ప్రభుత్వమని, దేశ ప్రధాని నరేంద్ర మోదీ సహాయ సహకారాలతో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నేరుగా రైతుల అకౌంట్‌లోకి రూ.20 వేలు జమ అయ్యే విధంగా ప్రణాళిక ఏర్పాటు చేసిందన్నారు. పండ్ల తోటల వ్యవసాయ పనిముట్లకు 90 శాతం సబ్సిడీ ఇస్తుందని ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పులి హరి, నక్షత్రము ప్రసాద్, తోటకూర శ్రీనివాసరావు, శెట్టిపల్లి యలమంద, దుర్గాకుల ప్రసాద్, తిక్క కొండలు, కోటేశ్వరరావు, నాదెండ్ల శ్రీనివాసరావు, ఆకుల రామలక్ష్మణ, వున్నం మహేష్, గుండాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఐ కేంద్రాల పునరుద్ధరణ ఎప్పుడో!

– ఎదురుచూస్తున్న వృద్ధులు, నిరుపేదలు
– తక్షణమే తెరిపించాలని ప్రభుత్వానికి సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర-దాచేపల్లి : రాష్ట్రంలో ఐ కేంద్రాలు మూతపడటంతో వృద్ధులు, నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 2018 ఫిబ్రవరి నెలలో అప్పటి ముఖ్య మంత్రి చంద్రబాబు(ఇప్పుడు కూడా ఆయనే సీఎం) వాటిని ప్రారంభించారు. దాంతో ప్రతి జిల్లాలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో దాదాపు 115 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందులో పల్నాడు జిల్లా గురజాల ప్రభుత్వాసుపత్రిలో కూడా ఈ ఐ కేంద్రం ఉంది. దీంతో పాటు మిగతావన్నీ కూడా సెప్టెంబర్ నెలలో మూత పడ్డాయి. ప్రతి కేంద్రంలో ఇద్దరు చొప్పున సిబ్బంది ఉండే వారు. ఖరీదైన మిషనరీలు కూడా అమర్చారు. వాటిని మూతేసిన ప్రభుత్వం అందులో దాదాపు 300 మంది ఉద్యోగులను కూడా తొలగించారు. వృద్ధులు, నిరుపేద లకు ఎంతగానో ఉపయోగపడుతున్న ఈ ఐ కేంద్రాలను మూసివేయడం పట్ల సీపీఐ నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దృష్టి లోపం ఉన్న వృద్ధులు, నిరుపేదలు ఐ కేంద్రాలకు వెళ్లి కంటి పరీక్షలు చేయించుకోవడానికి ఎంతో అనువుగా ఉన్నాయి. దృష్టి లోపం ఉన్న వారికి ఫైబర్ కళ్ళ జోళ్ళు ఇచ్చారు. అవసరమైన వారందరి నేత్రాలకు శస్త్రచికిత్సలు తకూడా చేశారు. ఇప్పుడు అవన్నీ మూతపడటంతో వృద్ధులు, నిరుపేదలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఆరేళ్లకు పైబడి నడిచిన ఈ ఐ కేంద్రాల్లో ఇప్పటివరకు లక్షలాది మంది పేదలు కంటి పరీక్షలు చేయించుకున్నారు. అందులో లక్షల మందికి ప్రయోజనం చేకూరింది. కళ్ళ జోళ్ళు తీసుకోవడంతో పాటు శస్త్ర చికిత్సలు కూడా చేయించుకున్నారు. ఇప్పటికే కుటుంబా లకు దూరమవు తున్న వృద్ధులు, నిరుపేదలకు ఈ కంటి ఆసరా కూడా లేకుండా పోవడంతో వారంతా ఎంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇవన్నీ మూతపడ డంతో కంటి జబ్బులు, సమస్యలతో అల్లాడుతున్నారు. కావున రాష్ట్ర వ్యాప్తంగా మూతపడిన కేంద్రాలను తెరిపించాలని, వాటిలో పనిచేసే ఉద్యోగులను తిరిగి తీసుకోవాలని, అపోలో సంస్థతో గతంలో చేసుకున్న ఒప్పందాన్ని (అగ్రిమెంట్) పునరుద్ధరిం చాలని సిబ్బంది కోరుతున్నారు. పేద ప్రజలకు ఎంతో ఆసరాగా ఉన్న ఈ ఐ కేంద్రాలను యధావిధిగా తెరవాలని, ఉద్యోగులను విధుల్లోకి తీసుకో వాలని సీపీఐ గురజాల నియోజకవర్గం నేతలు షేక్ హుస్సేన్, బుర్రి కృష్ణారెడ్డి, తెలనాకుల సత్యనారాయణ, కొమెర వెంకట్రావు, వేముల వెంకట రెడ్డి, మందపాటి రమణారెడ్డి, తమ్మిశెట్టి శ్రీరాములు, పత్తిపాటి వెంకట నాగరాజు, షేక్ గాలిసా, ఎడ్ల భాస్కర్, కోళ్ళూరి నరసింహ రావు, మురికిపూడి సర్వయ్య తదితరులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సకాలంలో తెరవకపోతే రోడ్డెక్కి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

చంద్రబాబుతోనే బీసీల అభ్యున్నతి : మంత్రి సవిత

విశాలాంధ్ర-తాడేపల్లి : సీఎం చంద్ర బాబుతోనే వెనుకబడిన తరగతుల అభ్యు న్నతికి సాధ్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూ ఎస్ సంక్షేమ, చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తాడేపల్లి లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను బుధవారం నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం మర్యాదపూర్వకంగా కలిశారు. కార్పొరేషన్ చైర్మన్‌గా నియ మించినందుకు సీఎం చంద్ర బాబుకు, మంత్రి లోకేశ్‌తో పాటు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితకు ఆయన ధన్య వాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పార్టీ అభి వృద్ధితో పాటు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లో తీసుకెళ్ళ తానని తెలిపారు. నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమి తులైన రుద్రకోటి సదాశివంను మంత్రి సవిత అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ, గత అయిదేళ్ల కాలంలో అప్పటి ప్రభుత్వం నుంచి సహకారం లేకపోవడంతో, బీసీలు తీవ్ర ఇబ్బందులు పాలయ్యార న్నారు. నా ఎస్సీలు...నా ఎస్టీలు...నా బీసీలు... అంటూ జగన్ అన్ని వర్గాల వారిని పట్టిం చుకోవడం మానేశార న్నారు. బీసీ కార్పొ రేషన్‌ను పూర్తిగా నిర్వీర్యం చేశారని, కార్పొరేషన్ నిధులను పక్కదారి పట్టించి, బీసీలకు స్వయం ఉపాధికి సబ్సిడీ రుణాలు అందించలేదన్నారు. కుల వృత్తుల వారికి పని ముట్లు అందజేసే ఆదరణ వంటి పథకాన్ని నిలిపేశార న్నారు. వాటితో పాటు 2014-19లో నాటి చంద్రబాబు ప్రభుత్వం బీసీల అభ్యు న్నతికి అమలు చేసిన పథకాలన్నింటినీ జగన్ రద్దు చేశారన్నారు. మరోసారి చంద్రబాబు అధికారంలోకి రావడంతో, బీసీలకు పూర్వవైభవం వచ్చిందన్నారు. ప్రస్తుత బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు రూ.39 వేల కోట్లు కేటాయించారన్నారు. కార్పొ రేషన్ ద్వారా నాయీ బ్రాహ్మణుల అభి వృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంద న్నారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రంధాలయ వారోత్సవాలు ముగింపు సభ

విశాలాంధ్ర-తెనాలి : ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంధాలయ శాఖ జిల్లా గ్రంధాలయ సంస్థ గుంటూరు ఆధ్వర్యంలో తెనాలిలోని కొత్తపేట మహిళా బాలల గ్రంధాలయంలో 57వ జాతీయ గ్రంధా లయ వారోత్సవాలు ముగింపు సభ బుధవారం ఘనంగా జరిగింది. ఆలపాటి కళాపీఠం అధ్యక్షులు డా.అయినాల మల్లేశ్వరరావు అధ్య క్షత వహించారు. ఆలపాటి కళాపీఠం శాశ్వత అధ్యక్షులు, విశ్రాంత గ్రంథపాలకులు మొవ్వా సుబ్బారావు, రిటైర్డ్ ప్రధానో పాధ్యాయులు డి.వి.ఆర్.ప్రసాద్, ప్రముఖ జర్నలిస్టు బొల్లిముంత కృష్ణ, మండల తాహశీల్దార్ టి.గోపాలకృష్ణలు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రంధాలయానికి విచ్చేసి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరిని ఉన్నత స్థానంలో ఉంచేది చదువు మాత్రమేనని ఆ చదువుని ఇష్టంగా చదివి గొప్ప స్థాయిలో ఉండేలా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. గత వారం రోజులుగా పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న పోటీలలో విజేతలైన విద్యార్థిని విద్యార్థు లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ అంజలి, ప్రముఖ న్యాయవాది వెలినేని రాఘవయ్య, నాగేంద్రరావు, అండె బాలచంద్రమౌళి, శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, గ్రంధాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెండు గ్రామాలలో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-రెంటచింతల: అన్నదాతలు సస్యరక్షణ చర్యలు చేపట్టటం ద్వారానే వివిధ పంటలకు వస్తున్న తెగుళ్లను నివారించ వచ్చునని మాచర్ల ఏడీఏ జగదీశ్‌రెడ్డి అన్నారు. బుధవారం తుమ్మకోట, పాలువా యిలలో జరిగిన పొలం పిలుస్తోంది. కార్యక్ర మంలో పాల్గొన్నారు. సేంద్రీయ ఎరువులో వినియోగంతో అధిక దిగుబలు సాధించవచ్చు. వేసవిలో దుక్కులు దున్ని ఎకరాకు 4 టన్నుల పశువుల ఎరువు వేయాలి. అజొల్లా నీలి ఆకు పచ్చనాకు, అజోస్పైరిల్లం తదితర జీవన ఎరువులు ఎక్కువగా వాడాలి. విత్తనశుద్ధి చేయడం తప్పని సరి అన్నారు. నత్రజని, భాస్వరం, పొటాష్ వినియోగం వల్ల అధిక దిగుబడులు తక్కువ ఖర్చుతో పొందవచ్చునన్నారు. రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించా లని సూచించారు. ఏఓ బ్రహ్మారెడ్డి పలువురు రైతులు పాల్గొన్నారు.

గోకులాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర-దాచేపల్లి : పల్నాడు ప్రాంతంలో గోకులాల నిర్మాణా లను త్వరితగతిన పూర్తి చేయాలని ఉపాధి హామీ పథకం సీనియర్ క్వాలిటీ కంట్రోల్ పల్నాడు జిల్లా డీఈ శాంతారావు ఆదేశించారు. క్లస్టర్ పరిధిలోని మాచర్ల, గురజాల నియోజకవర్గాల పరిధిలోని తొమ్మిది మండలాలకు చెందిన టీఏ, ఈసీ, జేఈ, బీఎఫ్టీలతో బుధవారం దాచేపల్లిలో సమావేశం నిర్వహి ంచారు. వాటి నిర్మాణాల గురించి మండలాల వారీగా అధికారులు, ఉద్యోగు లతో సమీక్షించారు. ఒక్కో గోకులం నిర్మాణానికి రూ.2.30 లక్షల చొప్పున ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. తొమ్మిది మండలాల్లో 225 గోకులాలకు రూ5.17 కోట్లువచ్చినట్లు చెప్పారు. జూనియర్ క్వాలిటీ కంట్రోల్ ఈసీ ప్రభాకర్, గురజాల క్లస్టర్ ఇన్‌చార్జ్ ఏపీడీ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

బాలల హక్కులపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర- తెనాలి : ఐసిడిఎస్ తెనాలి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బాలల వారోత్సవాల్లో భాగంగా బుధవారం బాలల హక్కుల అవగా హన సదస్సు జరిగింది. తెనాలి మండల గ్రామం, కొలకలూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమానికి పాఠశాల ఇన్‌ఛార్జ్, ప్రధానోపాధ్యాయులు ఎం. బాల నాగయ్య నాయక్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా గుంటూరు రైల్వే చైల్డ్ హెల్ప్‌లైన్ సభ్యుడు వాకా లక్ష్మణ్ నందన్, ఐసిడియస్ ప్రాజెక్ట్ కొలకలూరు సెక్టార్ సూపర్వైజర్ హిమబిందు పాల్గొని బాలల హక్కుల గురించి అవగాహన కల్పించారు. బాల కార్మికత్వాన్ని పూర్తిగా నిర్మూలించా లని, అక్షరాస్య శాతాన్ని పెంచాలని చెప్పారు. విద్యార్థులు తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులతో సత్ప్రవర్తనతో మెలగాలని చెప్పారు. భిక్షాటనలో ఉన్న పిల్లలు కనపడితే 1098 నంబరుకు సమాచారం అందించాలని కోరారు. రజిని, మహిళా పోలీస్ ప్రగతి, మల్లిక, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాణనష్టం లేకుండా మాక్‌డ్రిల్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైలు ప్రమాదాలు,అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రయాణీకుల ప్రాణనష్టాన్ని తగ్గించడానికి సాధ్యమైనంత తక్కువ సమయంలో రెస్క్యూ కార్యకలాపాలను చేపట్టి త్వరితగతిన బాధితులకు తక్షణం సహాయం ఏ విధంగా అందించాలనే విధంగా తమ సిబ్బందితో పాటు ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌పిఎఆర్‌ఎంవి సిబ్బంది మాక్ డ్రిల్‌ను నిర్వహిస్తూ ముందు జాగ్రత్త చర్యలులో భాగంగా మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నామని విజయవాడ డివిజన్ ఆపరేషన్స్ అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ శ్రీనివాసరావు కొండ తెలిపారు. బుధవారం రాజమండ్రి రైల్వే స్టేషన్‌లోని కోల్ సైడింగ్‌లో ఎన్‌టిఆర్‌ఎఫ్ 10వ బెటాలియన్‌తో కలిసి మెకానికల్, ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, కమర్షియల్ శాఖ అధికారులు, పౌర రక్షణ సంస్థ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఆర్పీఎఫ్, జీఆర్పి భారత్ స్కౌట్స్, గైడ్స్, ఇతర సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహించారు. కోల్ సైడింగ్ వద్ద ఖండించబడిన కోచ్, మెడికల్ రిలీఫ్ వ్యాన్‌ను ఉంచారు. ఎమ్‌ఆర్‌విలలో అందుబాటులో ఉన్న అత్యాధునిక హైడ్రాలిక్ రెస్క్యూ పరికరాలను ఉపయోగించడంలో సిబ్బందికి శిక్షణ ఇవ్వడమే కాకుండా, బ్లాక్ చేయబడిన కోచ్‌లలోకి ప్రవేశించడానికి సాధ్యమయ్యే అన్ని మార్గాలు ఉన్న సాధారణ పరిస్థితులలో పట్టాలు తప్పిన కోచ్‌లలోకి ప్రవేశించి బయటకు తీసుకురావటంలో శిక్షణ ఇచ్చారు.ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం ప్రమాద స్థలం నుండి ఊయల లిఫ్ట్, సింగిల్ మ్యాన్ హ్యామాన్ క్రచ్, బ్యాక్, క్లాత్ లిఫ్ట్ వంటి గాయపడిన ప్రయాణీకులను తీసుకువెళ్లడానికి వివిధ పద్ధతులను ప్రదర్శించింది.ఏదైనా పట్టాలు తప్పిన సమయంలో,ప్రమాదాల సమయంలో మంటలు చెలరేగినప్పుడు అగ్నిమాపక పరికరాలు, తడి గుడ్డ, సోడియం బైకార్బోనేట్ మొదలైన వాటిని ఉపయోగించి వివిధ అగ్నిమాపక సాంకేతికతలు ప్రదర్శించబడ్డాయి.ముఖ్యంగా వంటగదుల్లో అగ్ని ప్రమాదాల సమయంలో గ్యాస్ సిలిండర్ల నుంచి మంటలను ఆర్పేందుకు వివిధ పద్ధతులను ప్రదర్శించారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం చేత ప్రాథమిక లైఫ్ సపోర్ట్,అపస్మారక స్థితిలో ఉన్న ప్రయాణీకును ఏ విధంగా రక్షించాలనే దానిని ప్రదర్శించారు. కోచ్‌లను తెరిచి, గాయపడిన ప్రయాణికులను రక్షించడానికి కిటికీ ఇనుప గ్రిల్స్,కోచ్ యొక్క సైడ్ బాడీలను కత్తిరించి గాయపడిన ప్రయాణికులను రక్షించేందుకు ఎన్‌డిఆర్ ఎఫ్, రైల్వే సిబ్బంది ప్రదర్శించారు. అపస్మారక స్థితిలో ఉన్న ప్రయాణీకుల కోసం, చైన్ నాట్ పద్ధతి,స్ట్రెచర్‌తో విండో రెస్క్యూ వరుసగా నిర్వహించబడ్డాయి. గాయపడిన ప్రయాణీకులను కారవాన్‌కు తరలించి ప్రథమ చికిత్స సేవలు అందించటం తీవ్రతను బట్టి ఎమ్‌ఆర్‌వి అంబులెన్స్‌కు తరలించారు.ఈ మాక్ డ్రిల్‌లో దాదాపు 100 మంది రైల్వే సిబ్బందితో పాటు సీనియర్ డిఎస్ఓ బి. ప్రశాంత కుమార్, అధికారులు ఎ.సంజయ్,సిహెచ్ గౌతం,డాక్టర్ వి.సునీల్ కుమార్,డాక్టర్ సుజీ,ఎమ్.డి అలీఖాన్, గురు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్ర బృందం సందడి

విశాలాంధ్ర-విజయవాడ
లబ్బీపేట: విజయవాడలో కేసీఆర్ చిత్ర బృందం సందడి చేసింది.కేశవ చంద్ర రమావత్ చిత్రం నవంబర్ 22న విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర ప్రమోషన్ లో భాగంగా పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్డు లోని మయూరి తెలుగు రుచులు హోటల్ లో చిత్ర యూనిట్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ చిత్ర ప్రమోషన్ లో హీరో జబర్దస్త్ రాకేష్ ,సతీమణి నటి సుజాత తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ... ఈ చిత్రానికి తెలంగాణలో కన్నా ఆంధ్రలో ప్రజాధరణ ఎక్కువగా ఉందని ఈ చిత్రంలో నాలుగు పాటల్లో ఒక పాటని కేసీఆర్ ఆవిష్కరించారనీ,ఇది కేసీఆర్ మీద నిర్మించిన చిత్రం కాదు పూర్తిగా ఓ పేద కుటుంబంలో పుట్టిన లంబాడి కుర్రాడి కదా అని తెలిపారు. లంబాడీల జీవిత శైలి, బావ మరదలు ప్రేమ కథ, తండ్రి కొడుకుల మధ్య బంధాన్ని చిత్రంలో చూపించామని, .. ఓ ప్రాంతంలో జరిగిన రియల్ స్టోరీ... తన సినిమాకి ఎంత గొప్పగా సహాయం చేసిన దీపా ఆర్ట్స్ అధినేత శ్రీనివాస్ గౌడ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అంతేకాకుండా ఈ సినిమా అమెరికాలో ఫ్లిపెక్స్ సంస్థ వాళ్ళు ఆస్ట్రేలియాలో సదరన్ ఇంటర్నేషనల్ వాళ్లు ఈ సినిమాని రిలీజ్ చేస్తున్నారు.... చిత్రానికి వాల్ పోస్టర్ కూడా తానే అతికించుకున్నాను అని చెప్పారు. చిత్రానికి తనే ప్రమోషన్ ఇచ్చుకుంటున్నాను అని అన్నారు. అనంతరం నటి సుజాత మాట్లాడుతూ..రాకేష్ చాలా కష్టపడి ఈ చిత్రాన్ని నిర్మించాడనీ, ఆంధ్ర తెలంగాణ ప్రేక్షకులు చిత్రాన్ని వీక్షించాలన్నారు.

అంతర్ కళాశాలల పోటీల్లో అమరావతి యోగా ఏరోబిక్ ప్రతిభ

విశాలాంధ్ర విజయవాడ
స్పోర్ట్స్: కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాల పురుషుల, మహిళల ఛాంపియన్ షిప్ పోటీల్లో ప్రతిభ చూపిన మన అమరావతి యోగా అండ్ ఎరోబిక్ అసోసియేషన్ అనుబంధ సభ్యులైన. పి శాలెం రాజు, పి మౌనిక, పి శృతి, లను బుధవారం ఉదయం ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ఆవరణలోని అమరావతి యోగా ఏరోబిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అసోసియేసన్ ఉపాధ్యక్షులు చుక్కపల్లి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ తమ అసోసియేషన్ నిర్వహించిన శిక్షణ శిబిరాలల్లో వీరు శిక్షణ పొంది ఇప్పుడు ఈ విధంగా పలు విభాగాల్లో పతకాలు సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు. అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఏ ఎల్లారావు మాట్లాడుతూ నగరంలోని సిద్ధార్థ కళాశాల ఆవరణలో జరిగిన కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాల పురుషుల, మహిళల ఛాంపియన్ షిప్ పోటీల్లో ట్రెడిషనల్ యోగాలో మౌనిక రజత పతకం, దీపిక కాంస్య పతకాలు సాధించడమే కాకుండా యూనివర్సిటీ మహిళల జట్టుకు ఎంపికయ్యారని, పురుషుల విభాగంలో పి.ఎస్.రాజు కృష్ణాయూనివర్సిటీ టీమ్‌కు ఎంపిక అయ్యారన్నారు. పతకాలు సాధించిన వారికి యోగా గురువు అంకాల సత్యనారాయణ,అసోసియేషన్ అధ్యక్షుడు డీవీ.నాగేశ్వరరావు, కార్యదర్శి పి.వి. రమణ. కోశాధికారి లావణ్యకుమార్ , పరమేశ్వరరావు,చందు, తోపాటుగా సభ్యులందరూ వారిని అభినందించారు.

ఏసీయన్ చెస్ ఛాంపియన్‌షిప్ బంగారు పతక విజేత కార్తీక్‌కు ఘన స్వాగతం

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్: బ్రిష్ కేక్, క్రిజిస్థాన్ లో నవంబరు 10-18 తేదీలలో జరిగిన 2వ. దివ్యాంగుల ఆసియా ఛెస్ ఛాంపియన్ షిప్ లో బంగారు పతకము సాధించిన వెంకట కృష్ణ కార్తీక్ నేడు విజయవాడ కు తిరిగి వచ్చిన సందర్భములో గ్లోబల్ ఛెస్ అకాడమీ అధ్యక్షులు కె. రాజేంద్ర, సెక్రటరీశ్రీ షేక్ కాశిం , సి ఎఫ్ పి డి జాయింట్ సెక్రటరీ షేక్ నజీర్, యితర చదరంగ క్రీడాకారులు బంధువులు, స్నేహితులు గన్నవరం విమానాశ్రయము నందు ఘన స్వాగతం పలికారు.

సిఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభం

విశాలాంధ్ర-మచిలీపట్నం : సినిమా హీరోయిన్లు రాకతో మచిలీపట్నంలో సందడి వాతావరణం ఏర్పడింది. ఏంటే అమ్మ అంత పవర్ ఉంది బంగారం వస్త్ర వ్యాపారంలో అతి పెద్దదైన సీఎంఆర్ షాపింగ్ మాల్ మచిలీపట్నంలో నూతన షోరూంను ప్రారంభోత్సవం కు విచ్చేసిన సినిమా స్టార్ హీరోయిన్ పాయల్ రాజ్ పుత్, నైన సారిక బుధవారం విచ్చేశారు. నూతన హంగులతో మచిలీపట్నంలో వస్త్ర ప్రపంచానికి సరి కొత్త డిజైన్లతో ప్రజానీకానికి పరిచయం చేస్తూ సిఎంఆర్ షాపింగ్ మాల్ 37వ బ్రాంచ్ని మచిలీపట్నంలో ప్రారంభించారు. వచ్చిన సినిమా హీరోయిన్స్ హుందాతనంగా జ్యోతి ప్రజ్వలన చేస్తూ వచ్చిన కస్టమర్లకు అభివాదం చేశారు. ఏపీ ఎస్ ఆర్ టి సి చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ బండి రామకృష్ణ ప్రారంభ వేడుకల్లో పాల్గొన్న వారిలో ఉన్నారు.

బిర్లా ఓపస్ పెయింట్స్ 4వ ఫ్యాక్టరీ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మైసూరుకు సమీపంలోని చామరాజనగర్‌లో గ్రాసిమ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ విభాగమైన బిర్లా ఓపస్ పెయింట్స్ నాల్గవ ప్లాంట్‌ను ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ కుమార్ మంగళం బిర్లా ప్రారంభించారు. పూర్తిగా ఆటోమేటెడ్, ఇంటిగ్రేటెడ్ పెయింట్ ప్లాంట్ తన వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించింది. ఇది కంపెనీ తయారీ సామర్థ్యాన్ని ఏడాదికి 866 మిలియన్ లీటర్లకు వృద్ధి చేయగా, బిర్లా ఓపస్ పెయింట్స్ సంస్థాపిత సామర్థ్యంతో 2వ అతిపెద్ద డెకరేటివ్ పెయింట్స్ తయారీదారుగా అవతరించింది. ఈ సందర్భంలో ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ కుమార్ మంగళం బిర్లా మాట్లాడుతూ, పూర్తి స్థాయి కార్యకలాపాలు ప్రారంభించిన మొదటి మూడేళ్లలో రూ.10,000 కోట్ల ఆదాయ లక్ష్యాన్ని చేరుకోవడానికి సరైన మార్గంలో వెళుతున్నామని అన్నారు.

ఉచిత మెగా గుండె వైద్య సేవా శిబిరం

విశాలాంధ్ర-విజయవాడ: పోరంకి శ్రీనివాసనగర్‌లోని శ్రీషిరిడీ సాయి ఆలయంలో ఈనెల 21వ తేదీ ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఉచిత ఆధునాతన మెగా గుండె వైద్య సేవా శిబిరం జరుగుతుందని పీవీర్ మల్టీస్పెషాలిటీ హాస్పటల్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు వావిలాల రజనీకాంత్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీషిర్డీ సాయి సేవా సమితి ఆధ్వర్యాన విజయవాడ పటమటలోని ప్రఖ్యాత పీవీఆర్ హాస్పటల్ వారు గుండెతో పాటు మెదడు, నరాలు, ఎముకలు, కీళ్ళ సమస్యలపై ఈ ఉచిత మెగా క్యాంప్ నిర్వహించి, వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు కూడా ఇస్తారన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు వినియోగించాలని కోరారు.

బాలల భద్రత - అందరి బాధ్యత...

-ఏసిపి డాక్టర్ స్రవంతి రాయ్

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ఆపదలో ఉన్న బాలలను రక్షించటం, ఆదుకోవడం బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని విజయవాడ మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జి ఏసిపి డాక్టర్ స్రవంతి రాయ్ అన్నారు.బాలల హక్కుల పరిరక్షణ వారోత్సవాలు,ప్రపంచ బాలలపై జరుగుతున్న హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా 7 వ రోజు బుధవారం మేరీస్ స్టెల్లా కళాశాల,ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్, సంయుక్త ఫౌండేషన్,పోలీసు శాఖ,మహిళా శిశు సంక్షేమ శాఖ, డిస్ట్రిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ బర్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ, కృపా ఫౌండేషన్,ప్రభుత్వ శాఖలు సంయుక్త నిర్వహణలో నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ స్రవంతి రాయ్ మాట్లాడుతూ బాలలందరూ విద్యతో పాటు ఇతర రంగాలలో రాణించాలని సూచించారు.సమాజంలోని అసమానతలు రూపు మారటానికి చదివే ఒకే ఒక్క ఆయుధమన్నారు.బాల్యవివాహాలు,బాలలపై వేధింపులు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత అన్నారు.బాలికలు టీనేజీ ప్రేమలో మాయలో పడవద్దని అప్రమత్తంగా ఉండమని, చదువుకొని తన కాళ్ళ మీద నిలబడే విధంగా స్వయం శక్తితో ఉండాలని, జీవితంలో స్థిరపడిన తర్వాతే వివాహం గురించి ఆలోచించాలన్నారు.తల్లిదండ్రులు ప్రతి బాలికను చదివించి ఉన్నత స్థితికి తీసుకురావడానికి ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గౌరవ అతిథిగా విచ్చేసిన మరిస్ స్టెల్లా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ జసింతా క్వార్డర్స్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరు వారి జీవితం ఉన్నత స్థితి కొరకు కలలుకనాలని ఆ కలలు సాకారం దిశగా కష్టపడి సాధించాలని తెలిపారు.బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా బాలలలో, సమాజంలో అన్ని వర్గాల ప్రజలలో అవగాహన చైతన్యం నింపటానికి ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్,ఇతర సంస్థలు చేసిన కృషిని అభినందించారు.మహిళా పోలీస్ స్టేషన్ సిఐ వాసవి మాట్లాడుతూ బాలలు సైబర్ మోసాలకు లోను కాకుండా ఉండాలని అపరిచిత వ్యక్తుల పరిచయాలతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాలలకు ఏదైనా ఇబ్బందులు కలిగితే వెంటనే పెద్దలకు, తల్లిదండ్రులకు గాని లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గాని పోలీస్ 100/112 లేదా ఉమెన్ హెల్ప్ లైన్ 181 అని తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి స్టెల్లా కళాశాల లెక్చరర్ స్వప్న అధ్యక్షత వహించగా ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ జిల్లా కోఆర్డినేటర్ అరవ.రమేష్, కళాశాల ఉమెన్స్ సెల్ సెక్రెటరీ డాక్టర్ మంగాదేవి,లెక్చరర్స్ మంజుల,కెప్టెన్ శైలజ,కోటి ప్రకాష్ ,తదితరులు పాల్గొన్నారు.